

నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
శుక్రవారం 31-1-2025 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం


# రేపటి నుంచి పెరగనున్న రిజిస్ట్రేషన్ ఛార్జీలు

## - మార్కెట్ విలువకు అనుగుణంగా సవరించాలని నిర్ణయం
## - గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సవరణలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్**

పెంచిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు శనివారం నుంచీ అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. భూ రిజిస్ట్రేషన్ ఆస్తి విలువలు శనివారం నుంచీ పెరగనున్న నేపథ్యంలో నగరంలోని పలు రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద రద్దీ నెలకొంది. రాష్ట్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ఈ మేరకు రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలను సవరించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆయా ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీల విలువల పెంపు లేదా తగ్గింపునకు అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో విశాఖలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కొన్ని చోట్ల రద్దీ నెలకొంది. కొన్ని చోట్ల రాత్రి వేళల్లో కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. అయితే గత వైసీపీ ప్రభుత్వం విలువలను భారీగా పెంచిందని భావించిన ఏపీ ప్రభుత్వం, వీటిని సవరించాలని నిర్ణయించింది. మధురవాడ, ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం, అనకాపల్లి, చోడవరం, ఎలమంచిలి, నర్సీపట్నం, పాయకరావుపేట వంటి ప్రాంతాల్లో భారీగా ఛార్జీలు పెరగనున్నాయి. విశాఖలోని అక్కయ్యపాలెం, ద్వారకానగర్, సీతమ్మధార, అశీలుమెట్ట, సిరిపురం వంటి ప్రాంతాల్లోనూ భారీగా ధరలు పెరగనున్నాయి. అయితే కొన్ని చోట్ల రేట్లు సవరిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే అవి ఏయే ప్రాంతాల్లో తగ్గించనున్నారనేది ఫిబ్రవరిలో తేలనుంది.

# దేశంలోనే నెంబర్ 1 స్టీల్‌ప్లాంట్‌గా చేస్తా..!

## ప్రైవేటు పరం చేయాలనే ఆలోచన లేదు
## 2013 తర్వాతే ప్లాంట్ విస్తరణ సమస్యతో నష్టాలు బాట
## ఈ ప్లాంట్ చరిత్ర తెలుసుకున్నా : కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామి




**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్**

విశాఖ స్టీల్‌ప్లాంట్ చరిత్రను తెలుసుకుని ఎలాగైనా దీన్ని ప్రైవేట్ పరం కాకుండా చూడాలని గత జూలై మాసంలో వచ్చినప్పుడే అనుకున్నానని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమార స్వామి అన్నారు. విశాఖ ఉక్కు పర్యటన నిమిత్తం గురువారం నగరానికి వచ్చిన కేంద్ర మంత్రులకు ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. అనంతరం స్టీల్ ప్లాంట్‌లో కార్మిక నేతలతోనూ సమావేశం అయ్యారు. ఉక్కు ఉత్పత్తిలో చైనా మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో భారతదేశం ఉందని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి తెలిపారు. ఉక్కు శాఖ మంత్రిగా తాను బాధ్యతలు చేపట్టగానే చాలా సమీక్షలు చేశానని అన్నారు. ఉక్కు ఉత్పత్తిలో మనదేశం అగ్రస్థానంలోకి రావాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్ష్యంగా పెట్టుకున్నారని ఉద్ఘాటించారు. విశాఖపట్నం ఉక్కు సాధన కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని గుర్తుచేశారు. 3 మిలియన్ టన్నుల ఉత్పత్తితో 2014 వరకు విశాఖస్టీల్ ప్లాంట్ బాగా ఉందని తెలిపారు. దేశానికి రూ.45,000 కోట్ల మేర ఆదాయంగా మారిందని.. నవరత్న హోదా కూడా వచ్చిందని తెలిపారు. రూ.11,000 కోట్లతో ఉత్పత్తి పెంచాలని నిర్దేశంతో నష్టాలు వచ్చాయని అన్నారు. లక్ష్యం భారంగా మారిందని... సొంత గనులు లేకపోవడం ఒక కారణమని చెప్పారు. బ్యాంకుల అప్పులు భారంగా మారాయని.. దీంతో పెట్టుబడులు ఉపసంహరణకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఆర్ఐఎన్ఎల్‌కు రూ.35,000 కోట్ల అప్పులు ఇప్పుడు భారంగా ఉన్నాయని తెలిపారు. జూన్‌లో తాను విశాఖపట్నం వచ్చినపుడు ప్రైవేటీకరణ సరికాదని, పునరుద్ధరణ చేయాలని భావించామని చెప్పారు. మూసిన బ్లాస్ట్ ఫర్నేస్‌లను పునరుద్ధరణ చేస్తామని అన్నారు. ఆర్ఐఎన్ఎల్‌ను సక్సెస్‌ఫుల్‌గా నడిపించేందుకు ఆర్థిక ప్యాకేజీ ప్రకటించామని అన్నారు. ప్యాకేజీని సమర్ధంగా వినియోగించేలా రోడ్ మ్యాప్‌పై కసరత్తు చేస్తున్నామని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను మళ్లీ నెంబర్ వన్ చేయడంలో ఖచ్చితంగా సక్సెస్ సాధిస్తామన్నారు. రెండు, మూడు నెలల్లో కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపుతామని చెప్పారు. ఈ వార్షిక ఏడాదికి పూర్తిస్థాయిలో ఉక్కు ఉత్పత్తి సాధన లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. కెప్టివ్ మైనింగ్ అంశాన్ని కూడా పరిశీలిస్తామని అన్నారు. సెయిల్‌లో విలీనం కంటే ముందు విశాఖ ప్లాంట్ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి కుమారస్వామి పేర్కొన్నారు. ఆంధ్రా ఎంపీలు, ముఖ్యంగా విశాఖ ఎంపీ భరత్ అనేకసార్లు నాకు ప్లాంట్ విషయం చెప్పడం జరిగిందని గుర్తుచేసుకున్నారు.

**చంద్రబాబు, లోకేష్‌లపై ప్రశంసలు**

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లపై కేంద్రమంత్రి కుమారస్వామి ప్రశంసల వర్షం కురిపించారు. ఆంధ్ర డైనమిక్ సీఎం చంద్రబాబు, యంగ్ లీడర్ లోకేష్ అని అభివర్ణించారు. ఎన్నో సార్లు స్టీల్ ప్లాంట్ విషయంపై తనతో వారు చర్చించారని చెప్పారు. ప్లాంట్‌ను ఎలా పరిరక్షించాలనే అంశంపై ఎన్నోసార్లు తనతో మాట్లాడారని కేంద్రమంత్రి కుమారస్వామి గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కలిసి విశాఖ ప్లాంట్ పరిరక్షణ కోసం మిగతా 2లో



# పెండింగ్ పనులు తక్షణం పూర్తిచేయాలి

## అధికారులను ఆదేశించిన విఎమ్ఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్



**విశాఖపట్నం, మేజర్ న్యూస్, జనవరి 30:**

విఎమ్ఆర్డీఏ మెట్రోపాలిటన్ కమీషనర్ కె ఎస్ విశ్వనాథన్ గురువారం ఉదయం క్షేత్ర స్థాయిలో పర్యటించి యుహెచ్ 3హెచ్ యుద్ధ హెలికాప్టర్ మ్యూజియం నిర్మాణ పనుల్లో మిగిలిఉన్న పనులను ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవంకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్ పనులను కూడా అన్నివిధాల పూర్తి చేయాలని, పచ్చదనం కోసం తగిన విధముగా మొక్కలను నాటాలని డివిజనల్ అటవీ అధికారి శివానీకి సూచించారు. తదుపరి సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో అలాట్మెంట్, లీగల్, రెవెన్యూ, పరిపాలనా విభాగాల పనితీరును సమీక్షిస్తూ దుకాణదారుల వద్ద పేరుకుపోయిన అద్దె బకాయిలను తక్షణమే వసూలు చేయాలని లేని పక్షంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటన, సమీక్షా సమావేశంలో జాయింట్ కమీషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వహాక ఇంజనీర్లు మధుసుధన్, దుర్గాప్రసాద్, రామరాజు, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు, పరిపాలనాధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

**ఈ నెల 29 నుంచే పూర్తిగా అమల్లోకి ఎన్నికల ప్రవర్తనా నియమావళి -ఫిబ్రవరి 3 నుంచి 10వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ -డీసీపీతో కలిసి వివరాలు వెల్లడించిన విశాఖపట్నం జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**




**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్**

ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు జరగనుందని, దీనికి సంబంధించిన అన్ని రకాల ప్రక్రియలను అధికార యంత్రాంగం మొదలు పెట్టిందని విశాఖ పట్టణం జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 29వ తేదీ నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు. 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో రాజకీయపరమైన పోస్టర్లు, ఫోటోలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను మిగతా 2లో

# కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం భవనాల పనులు వేగవంతం

## జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



**దత్తిరాజేరు, జనవరి 30 ,మేజర్ న్యూస్:**

జిల్లాలోని దత్తిరాజేరు, మెంటాడ మండలాల పరిధిలో ఏర్పాటవుతున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం భవన నిర్మాణాల పనులను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ గురువారం పరిశీలించారు. దత్తిరాజేరు మండలం మరడాం, మెంటాడ మండలం కుంటినవలస గ్రామాల పరిధిలో 560 ఎకరాల భూమిన రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం కేటాయించడంతోపాటు ఈ విద్యాసంస్థలో తాగునీటి సరఫరా, విద్యుత్, రోడ్ల నిర్మాణం తదితర మౌళిక వసతులను కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విశ్వవిద్యాలయాన్ని యీ క్యాంపస్ నుంచే నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో భాగంగా విద్యార్ధులకు హాస్టల్ భవనాలు, పరిపాలన భవనాలు, అతిథిగృహాల నిర్మాణాన్ని చేపట్టి వేగవంతంగా పనులు జరిపిస్తోంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ గిరిజన విశ్వవిద్యాలయ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలసి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో పర్యటించి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. బాలుర వసతిగృహం, పరిపాలన భవనం, మెస్, అతిథిగృహం పనులు జరుగుతున్న తీరును పరిశీలించి వాటి పనులు ఏప్రిల్ నాటికి పూర్తయ్యేదీ లేనిదీ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. పరిపాలన భవనాన్ని జి౦2, బాలుర హాస్టల్ భవనాన్ని జి౦7 అంతస్థుల్లో నిర్మిస్తున్నామని కేంద్రీయ విశ్వవిద్యాలయ అధికారులు వివరించారు. 2027 నాటికి అన్ని భవనాలను పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున విశ్వవిద్యాలయానికి కల్పిస్తున్న తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా పనులపై ఆరా తీశారు. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి త్వరగా నిధులు మంజూరయ్యేలా చర్యలు చేపడతామని, ఈలోగా టెండరు ప్రక్రియ పూర్తిచేసి నిధులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్.ఇ. లక్ష్మణరావును ఆదేశించారు. తాగునీటి సరఫరాలో భాగంగా కుంటినవలస గ్రామం వద్ద గ్రామీణ నీటిసరఫరా విభాగం ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తిచేసిన పంపుహౌస్‌ను పరిశీలించారు. 1.5 కిలోమీటర్ల పైప్‌లైను కూడా వేశామని, 500 మీటర్ల పైప్‌లైను నిర్మాణంలో స్థానిక రైతులు కొందరు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నట్టు ఎస్.ఇ. కవిత కలెక్టర్‌కు తెలిపారు. రైతులతో మాట్లాడి పనులకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని మెంటాడ తహశీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు.మరడాం వద్ద వున్న మిగతా 2లో

# చూచిరాతకి వేళాయే..!

## ఇంటర్ పరీక్షలకు శ్రీకారం..!



**విజయనగరం బ్యూరో , జనవరి30, మేజర్‌న్యూస్**

ఇంటర్లో చూచిరాత పరీక్షకి సర్వం సిద్ధమైంది. ఫిబ్రవరి ఒకటో తేదీ అలాగే మూడో తేదీన నిర్వహించే పరీక్షలను విద్యార్థిని విద్యార్థుల చేత చూచి రాయించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వాస్తవానికి ఈ పరీక్షలు కూడా పబ్లిక్ పరీక్షలే. ఈ పరీక్షలను కూడా మిగిలిన పరీక్షల మాదిరిగానే చాలా సీరియస్ గా నిర్వహించాలి. కానీ గత కొన్ని సంవత్సరాలుగా అదేమీ జరగడం లేదు. వాస్తవానికి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మార్చి 1 నుంచి జరగనున్నాయి. ఈ మేరకు పరీక్షల షెడ్యూల్ కూడా విడుదల అయ్యింది. అయితే ప్రతి ఏడాది ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నెల రోజులు ముందుగానే ఓ రెండు ముఖ్యమైన పరీక్షలు జరుగుతాయి. మానవతా విలువలు అలాగే పర్యావరణ విద్య అనే సబ్జెక్టులకు సంబంధించి ముందుగానే పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలను ఫిబ్రవరి 1 అలాగే మూడో తేదీన నిర్వహిస్తున్నారు. ఆ తేదీలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ పరీక్షల నిర్వహణ ఉంటుంది. ఇవి పూర్తిగా అంతర్గత నిర్వహణ పరీక్షలు. కానీ ఇవి పబ్లిక్ పరీక్షల మాదిరిగానే ఉంటాయి. పరీక్ష జరిగే రోజున ప్రశ్నాపత్రాన్ని ఇంటర్ బోర్డు పంపిస్తుంది. దానిని విద్యార్థిని విద్యార్థులకు సంబంధిత కళాశాల ప్రతినిధులు అందజేస్తారు. ఎక్కడి విద్యార్థిని విద్యార్థులు అక్కడి కళాశాలలోనే ఈ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ పరీక్షలు కొన్ని కళాశాల ఆధ్వర్యంలో అంతర్గత మార్కులు గాను మరికొన్ని పబ్లిక్ పరీక్షలో విద్యార్థిని విద్యార్థులు సాధించే మార్కులను కలిపి ఇస్తారు. ఇందుకోసం గాను విద్యార్థిని విద్యార్థుల చేత ప్రత్యేకంగా రెండు రికార్డులను రాయించవలసి ఉంటుంది. వీటి ఆధారంగానే అంతర్గత మార్కులను కూడా కేటాయించడం జరుగుతుంది. వాస్తవానికి ఈ రెండు పరీక్షలు కూడా పబ్లిక్ మాదిరిగానే జరగాలి. కానీ విశేషం ఏమిటంటే ఈ రెండు పరీక్షలను విద్యార్థిని విద్యార్థులు చూసి రాస్తారు. ఇందుకు అన్ని కళాశాలలో సంబంధిత యాజమాన్యాలు సహకరిస్తాయి. విద్యార్థినీ విద్యార్థులు ఏ రికార్డులు అయితే రాశారో ఆ రికార్డులను ఇచ్చి రాయిస్తారు. ఈ రికార్డుల నిమిత్తం ఒక్కొక్క విద్యార్థి నుంచి 150 రూపాయల నుంచి 200 రూపాయలు వసూలు చేయడం జరుగుతోంది. ఒకవేళ బోర్డు ఇచ్చిన ప్రశ్నాపత్రంలో ఆ ప్రశ్నలు లేకపోతే ప్రత్యేకంగా పుస్తకాలు ఇచ్చి రాయిస్తారు. విచిత్రం ఏమిటంటే వాస్తవానికి ఈ రెండు సబ్జెక్టులు అతి ముఖ్యమైనవి. ఒక సబ్జెక్టు మానవతా విలువలు వృత్తి ధర్మాన్ని గురించి వివరిస్తుంది. మరొకటి పర్యావరణం గురించి బోధిస్తుంది. ఈ రెండు సబ్జెక్టులు విద్యార్థినీ విద్యార్థుల్లో నైతిక విలువలను ప్రకృతి ఆవశ్యకతను తెలియపరుస్తాయి. కానీ ఏ కళాశాలలో కూడా ఈ రెండు సబ్జెక్టులను బోధించిన నాధుడే లేడు. పరీక్షలు రాశాంత వరకు కూడా విద్యార్థిని విద్యార్థులకు ఈ రెండు సబ్జెక్టులు ఉన్నాయన్న విషయమే తెలియదు. వాస్తవానికి మిగిలిన సబ్జెక్టుల మాదిరిగానే ఈ సబ్జెక్టులను కూడా రోజువారి పిరియడ్లలో సంబంధిత అధ్యాపకుల చేత బోధన చేయించాలి. కానీ ఏ కళాశాలలో కూడా ఆ పరిస్థితి లేదు. విశేషం ఏమిటంటే ఈ తంతు ప్రతి ఏడాది ఇలాగే సాగుతోంది. జిల్లా కేంద్రంతో పాటు మిగిలిన అన్ని కళాశాలలోనూ ఇదే పరిస్థితి. రికార్డుల పేరున మిగతా 2లో

# దేశంలోనే నెంబర్ 1 స్టీల్‌ప్లాంట్‌గా చేస్తా..!



(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నాలు చేశారని గుర్తుచేశారు. చివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందరి విజ్ఞప్తి మేరకు ప్యాకేజీకి అంగీకరించారని కేంద్రమంత్రి కుమారస్వామి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ రూ.11,440 కోట్ల తర్వాత విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నడపడంపై అన్ని వర్గాలతో సమావేశమయ్యామని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. సమష్టి కృషితో ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అపామని చెప్పారు. కుమారస్వామి పట్టుదలతో ప్యాకేజీను సాధించామన్నారు. ప్యాకేజీని సద్వినియోగం చేసుకొని ప్లాంట్‌ను నడుపుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ వచ్చినపుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమై చర్చించారని అన్నారు. కార్మికులకు భరోసా ఇచ్చేందుకు ప్యాకేజీ దోహదం చేస్తుందని మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు, ప్లాంట్ ఎలా ముందుకు ఎలా నడపాలన్న ఆలోచన చేస్తున్నామని, యాజమాన్యంతో మాట్లాడేందుకు కేంద్రమంత్రి కుమార్ స్వామితో కలిసి విశాఖ రావడం జరిగిందన్నారు. 2030కి స్టీల్ ఉత్పత్తి 2వేల టన్నులు తీసుకెళ్ళలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.

**ఘన స్వాగతం...!**

విశాఖపట్నం విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమల,ఉక్కు శాఖ మంత్రి వర్యులు హెచ్ డి కుమార్ స్వామిని, ఉక్కు శాఖ సహాయ మంత్రి వర్యులు భూపతి రాజు శ్రీనివాస్ , రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్‌లకు గురువారం విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. వీరికి స్వాగతం పలికిన వారిలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, విశాఖ ఎంపీ ఎం శ్రీ భరత్, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ సాగి కాశీరాజు మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్, రాష్ట్ర బిజెపి ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజేశ్వరరావు, మాజీ ఎంపీ జివిఎల్ నరసింహరావు, విజయనంద రెడ్డి మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని సాదరంగా స్వాగతం పలికారు

# కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం..

(మొదటి పేజీ తరువాయి)

400 కె.వి.విద్యుత్ కేంద్రం నుంచి మూడు జిల్లాలకు విద్యుత్ పంపిణీ జరగాల్సి వున్నందున గిరిజన విశ్వవిద్యాలయ ప్రాంగణం నుంచి హైటెన్షన్ విద్యుత్ టవర్లు వెళ్లేందుకు అనుమతించాలని, గిరిజన విశ్వవిద్యాలయానికి కేటాయించిన స్థలం నుంచి తమ సంస్థకు పది ఎకరాలు టవర్ల ఏర్పాటుకోసం కేటాయించాలని ట్రాన్స్‌కో అధికారులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. అదే సమయంలో తమ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వున్న విద్యుత్ టవర్లను వెంటనే తొలగించాలని, ఆయా ప్రాంతంలో స్వాగత ద్వారం ఏర్పాటు చేయాల్సి వున్నందున వాటిని తొలగించేలా చర్యలు చేపట్టాలని విశ్వవిద్యాలయం అధికారులు కలెక్టర్‌ను కోరారు. ఈ సమస్యపై ట్రాన్స్‌కో, విశ్వవిద్యాలయం అధికారులతో కలెక్టర్ సమగ్రంగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వానికి కేటాయించిన స్థలాన్ని ట్రాన్స్‌కోకు ఇవ్వడం సాధ్యంకాదని, విద్యుత్ కేంద్రం పక్కనే వున్న కొండపై నుంచి టవర్ల నిర్మాణానికి గల అవకాశాన్ని పరిశీలించాలని కలెక్టర్ ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి కేంద్రంతో సంప్రదించేలా చర్యలు చేపట్టాలని ట్రాన్స్‌కో అధికారులకు కలెక్టర్ చెప్పారు. 400 కె.వి.విద్యుత్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఇక్కడి నుంచి మూడు జిల్లాలకు విద్యుత్ పంపిణీ జరుగుతున్న తీరును కంట్రోల్ రూం ద్వారా విద్యుత్ సరఫరాను పర్యవేక్షిస్తున్న విధానాన్ని కలెక్టర్ తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ డా బి.ఆర్.అంబేద్కర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఏప్రిల్ నాటికి తొలిదశ పనులు పూర్తిచేసి ఒక బ్లాక్‌ను ప్రారంభించే లక్ష్యంతో పనులు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కల్పించాల్సిన తాగునీరు, విద్యుత్, రోడ్లు తదితర మౌళిక వసతులను తొలిదశ పూర్తయ్యే నాటికి కల్పిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే తాగునీటి సరఫరా పంప్‌హౌస్ పూర్తయ్యిందన్నారు. పైప్‌లైన్ నిర్మాణం కూడా 1.50 కిలోమీటర్ల మేరకు పూర్తయ్యిందన్నారు. ట్రాన్స్‌కో టవర్ల తరలింపుపై సాధ్యాసాధ్యాలను అంచనా వేసిన తర్వాత తగిన చర్యలు చేపడతామన్నారుకేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ టి.శ్రీనివాసన్ మాట్లాడుతూ తొలి దశ పనులను మార్చి నెలాఖరులోగా పూర్తిచేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. బాలురు, బాలికల హాస్టల్ భవనాలు, మెస్, పరిపాలన భవనం తదితర పనులను వేగవంతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం కల్లా యీ ప్రాంగణానికి విశ్వవిద్యాలయంలో తరగతులు ప్రారంభించాలని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.ఈ పర్యటనలో గిరిజన విశ్వవిద్యాలయం ఏ.ఓ. డా.ఎన్.వి.ఎస్.సూర్యనారాయణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సుప్రియ దాస్, బొబ్బిలి ఆర్.డి.ఓ. రామ్మోహనరావు, ట్రాన్స్‌కో ఎస్.ఇ. బాలాజీ, ప్రాజెక్టుల విభాగం ఎస్.ఇ. నరసింగరావు, విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్.ఇ. లక్ష్మణరావు, గ్రామీణ నీటిసరఫరా ఎస్.ఇ. కవిత తదితరులు పాల్గొన్నారు.

# చూచిరాతకి వేళాయే..!

(మొదటి పేజీ తరువాయి)

సొమ్ము దండుకోవడం మామూలే. పరీక్ష రోజున పుస్తకాలు ఇచ్చి చూచి రాయించడం అంతకన్నా మామూలే. అందుబాటులో అధికారులు ఉన్న ఇదే తంతు కొనసాగడం శోచనీయం. అధికారులు ఎవరు దీనిపై స్పందించకపోవడం గమనార్హం. పరీక్ష తిరిగే సమయంలో ఏ కళాశాలకు వెళ్లిన ఈ తంతు బయటపడుతుంది. కళాశాలలో విద్యార్థిని విద్యార్థులను ఈ సబ్జెక్టుల గురించి అడిగితే వివరాలు వారే చెబుతారు. కానీ ఇంతవరకు ఏ అధికారి కూడా ఏ కళాశాలకు వెళ్లిన దాఖలాలు లేవు. ఏ విద్యార్థిని విద్యార్థిని కూడా అడిగిన సందర్భము లేదు. దీంతో అధికారుల తీరుపై పలు అనుమానాలు సహజంగానే వస్తున్నాయి.

ఇంటర్లో సంస్కరణలు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు కసరత్తు చేస్తోంది. సంస్కరణలు చేయాల్సింది ఇంటర్ కళాశాలల నిర్వహణ తీరులోనే ఉంది. ఇదిగో ఈ పరీక్షలన్నీ చూచి రాయిస్తున్నారు. అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు. నీటిని బోధించాల్సిన కళాశాలలో అవినీతి పనులు దగ్గరుండి చేయిస్తున్నారు. ఈ చూచి రాత పరీక్షతో పిల్లలకి ఏ రకమైన సంకేతం ఇస్తున్నారు అన్నది వారికే తెలియాలి. ఈ రెండు సబ్జెక్టులతో పాటు మిగిలిన సబ్జెక్టులు కూడా చూచి రాయిస్తే బాగుంటుంది కదా అని విద్యార్థిని విద్యార్థులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. అలాకాకుండా ఈ రెండు సబ్జెక్టులే చూచి రాయించి మిగిలిన సబ్జెక్టులు మామూలుగా చాలా సీరియస్ గా ఎందుకు పరీక్ష నిర్వహిస్తున్నారని పలువురు విద్యార్థిని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొంతమంది తల్లిదండ్రులు సైతం ఆశ్చర్యాన్ని ఆందోళనని వ్యక్తం చేస్తున్నారు. ఇంత బహిరంగంగా చూచిరాత పరీక్ష జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని కొందరు అయితే ప్రశ్నిస్తున్నారు. సంస్కరణలు చేయాలి అనుకుంటే ఇదిగో ఇలాంటి పరీక్షల విషయంలో చేపట్టాలని సూచిస్తున్నారు. కళాశాలలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అయినా అయి ఉండాలి లేదంటే మరో కారణం అయినా అయి ఉండాలి. ఎందుకంటే ఇంత బహిరంగంగా అన్ని కళాశాలలో చూచిరాత జరగడం అనేది అధికారులకు తెలియకుండా జరుగుతుందని ఎవరు అనుకోవడం లేదు. ఇంటర్లో సంస్కరణ సంగతి దేవుడేరుగు ముందు ఈ చూచరాత పరీక్షల నిర్వహణ విధానాన్ని సరి చేయాలని పలువురు కోరుతున్నారు. అధికారులు స్పందించాలని కార్యాలయాల్లో కూర్చుని కాలక్షేపం చేయకుండా అన్ని కళాశాలలు పరిశీలించాలని సూచిస్తున్నారు. వెళ్లే కళాశాలకు ఫోను చేయకుండా ఏదో ఒక కళాశాలకు వెళ్ళిపోతే అసలు విషయం బయటపడుతుంది. అంతేకాదు కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల దగ్గరకు వెళ్లి వివరాలు అడిగితే అన్ని బయటకు వస్తాయి. అంతే తప్ప ఏసి రూముల్లో కూర్చొని ఫోన్ ద్వారా కింది సిబ్బంది నుంచి సమాచారాన్ని తెప్పిస్తే ఎలాంటి విషయాలు కూడా తెలియవని ప్రజలు అంటున్నారు. చూద్దాం ఈసారైనా ఇంటర్ అధికారులు స్పందిస్తారేమో!

# స్థానిక గ్రంథాలయంలో గాంధీజీ వర్ధంతి వేడుకలు



**తెర్లాం జనవరి 30(మేజర్ న్యూస్):**

మహాత్మా గాంధీ 77వ వర్ధంతి వేడుకలు స్థానిక గ్రంథాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోహన్ లాల్ కరం చంద్ గాంధీ 1869 అక్టోబర్ 2 న గుజరాత్ లోనే పోర్బందర్ లో జన్మించారని తెలిపారు. .ఈయన లండన్ లో బారిష్టర్ పూర్తిచేసి 15 సంవత్సరాలకే వివాహం చేసుకొని జీవితాన్ని నడిపిస్తూ భారత స్వాతంత్ర ఉద్యమాన్ని లేవదీస్తూ అనేక పోరాట కార్యక్రమాల్లో భాగస్వాములు అయ్యారని అన్నారు. ఈయన సత్య హరిచంద్ర నాటకాన్ని చూసి ప్రేరణతో ప్రజలకు నీతిని బోధించారని తెలిపారు. మహాత్మా గాంధీ ఎప్పుడూ శాంతినే కోరుకున్నారని అహింస మార్గాన్ని ఆచరిస్తూ అందరిని సన్మాన మార్గంలో నడిపించిన మహాత్ముడని కొనియాడారు. ఈనాడు మనము స్వేచ్ఛ స్వాతంత్ర్యలతో జీవనం సాగిస్తున్నామంటే అది మన మహాత్ముని సాధించిన స్వాతంత్ర్యమైననే శ్లాఘించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు విద్యార్థులు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ..

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించినట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియలో భాగంగా గురువారం ఉదయం డీసీపీ అజిత, జిల్లా రెవెన్యూ అధికారి, సహాయక రిటర్నింగ్ అధికారి బీహెచ్ భవానీ శంకర్ లతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్ల ప్రక్రియ, నోడల్ అధికారుల నియామకం, పోలింగ్ స్టేషన్లు తదితర అంశాలను సూక్ష్మంగా వివరించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఉత్తరాంధ్ర పరిధిలోని ఆయా జిల్లాల కలెక్టర్లు ఆర్వోలుగా, డీఆర్వోలు ఏఆర్వోలుగా వ్యవహరిస్తారని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ స్పష్టం చేశారు.

**ఫిబ్రవరి 03 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 03వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఆ రోజు నుంచి అన్ని ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11.00 నుంచి సాయంత్రం 03.00 గంటల వరకు కలెక్టర్ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరిస్తారని కలెక్టర్, ఆర్వో హరేంధిర ప్రసాద్ తెలిపారు. 10వ తేదీ సాయంత్రం 03.00 గంటలతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని, 11న పరిశీలన, 13న ఉపసంహరణ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. 27వ తేదీ ఉయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మార్చి 03వ తేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుందని, 08వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని కలెక్టర్ వివరించారు. జనరల్ అభ్యర్థులు రూ.10,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5,000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫారం-26 ద్వారా అఫడవిట్ సమర్పించాలన్నారు. అనుమతుల జారీకి సంబంధించి కలెక్టరేట్లో సింగిల్ విండో డెస్కు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే ఇప్పుడు కూడా అన్ని రకాల నిబంధనలు అభ్యర్థులకు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

**ఓటర్లు 21,555... పోలింగ్ కేంద్రాలు 123**

డిసెంబర్ 30, 2024న వెలువరించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా ప్రకారం ఆరు జిల్లాల పరిధిలో 21,555 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. వారిలో పురుష ఓటర్లు 12,948, మహిళా ఓటర్లు 8,607 మంది ఉన్నారని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు నామినేషన్ ప్రక్రియ ముగియడానికి పది రోజుల ముందు వరకు అనగా జనవరి 31వ తేదీ సాయంత్రం 03.00 గంటల వరకు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర పరిధిలో 123 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. విశాఖపట్టణంలో 13, అనకాపల్లిలో 24, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11, విజయనగరంలో 29, పార్వతీపురం మన్యంలో 15, శ్రీకాకుళంలో 31 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సమకూరుస్తున్నామని కలెక్టర్ చెప్పారు. డీసీపీ అజిత మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

**ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణకు 23 బృందాలు**

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుకు చర్యలు తీసుకున్నామని, దానిలో భాగంగా వివిధ స్థాయి అధికారులతో కూడిన 12 ఎంసీసీ బృందాలను నియమించామని కలెక్టర్ చెప్పారు. అలాగే మండలానికి ఒకటి చొప్పున 11 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జీవీఎంసీ అదనపు కమిషనర్, జడ్పీ సీఈవో, భీమిలి, విశాఖపట్టణం ఆర్డీవోలను నోడల్ అధికారులుగా నియమించినట్లు వెల్లడించారు.

# రథసప్తమికి నారా లోకేష్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం జనవరి 30 మేజర్ న్యూస్:**

దేశంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు గడించిన కలియుగ ప్రత్యేక్షదైవంగా శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలకు మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేయడంతో శ్రీకాకుళం నగరం ముస్తాబవుతుంది. కేంద్ర రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అన్ని విధాలుగా చొరవ చూపుతున్నారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండకర్, ఎస్పీ కెవీ మహేశ్వరరెడ్డి సూచనలతో ఓ వైపు బందోబస్తుకు తగిన ఏర్పాట్లు మరో వైపు భక్తులు గతంలో వేగంగా స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాటు చేస్తున్నారు. ఆలయానికి ఎదురుగా ఉన్న దుకాణ సముదాలతో పాటు అక్రమణలను తొలగించడంతో విశాలంగా మారిపోయింది. ఇంద్ర పుష్కరనికి ఆనుకుని విశాలమైన రోడ్లు వేశారు. రాష్ట్ర ప్రభుత్వం రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగ ప్రకటించడమే తరువాయి గత నెల రోజుల నుండి శ్రీకాకుళం నగరం అంగరంగ వైభవంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వామి వారికిరథ సప్తమి రోజున ప్రభుత్వమే పట్టువస్త్రాలను సమర్పించనుంది. ఇప్పటికే సుడా, నరగపాలకసంస్థ, దేవాదాయశాఖ, పబ్లిక్ హేల్త్ నిధులతో అవసరమైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. వెలుగులరేడు పండుగను వెలుగులతో సాగాలని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీంతో ఎమ్మెల్యే గొండు శంకర్ రథసప్తమి వేడుకలకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానించారు. గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం నగరం సుందరీకరణ , అభివృద్ధి చేస్తున్న పనులుపై ఫోటోలు, వీడియోలను చూపిస్తు తొలిపండుగకు రావాలంటు ఎమ్మెల్యే శంకర్ ఆహ్వానించారు. నిధులు పెద్ద ఎత్తున కేటాయిస్తున్నామన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా తొలిసారిగా నగరంలోని 4. 5 కిలో మీటర్లు మేరకు స్వామివారికి శోభయాత్రను సైతం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీంట్లో భారీ స్థాయిలో భక్తులు , కళాకారులను భాగస్వామ్యం చేస్తున్నామని లోకేష్ దృష్టి తెలిపారు .నగరానికి ఉన్న రహదారులవైపులన్నీ సుందరీకరణ చేస్తుండడంతో భారీ గా ఖర్చు అవుతున్నందున ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం చేయాలని కూడ మంత్రి లోకేష్ ను ఎమ్మెల్యే శంకర్ కోరారు. దీనిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తు రథసప్త వేడుకల్లో సామాన్య భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలనిసూచించారు. అరసవిల్లి చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఈ ఉత్సవాలు జరపాలని ఆయన శంకరును కోరారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సాయం అందిస్తామని భరోసా ఇచ్చారన్నారు. అలాగే డైట్ బిల్డింగ్ ప్రారంభోత్సవానికి మీరు రావాలని కోరగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఇప్పుడు నేను రావడానికి అవ్వదని, ఆఫ్టర్ ఎన్నికల కోడ్ తరువాత వస్తానని చెప్పారు.

## మొక్కజొన్నకు యాజమాన్య పద్ధతులతో పాటు

# పోషక విలువలు అవసరం



**పూసపాటిరేగ, జనవరి 30, మేజర్ న్యూస్ :**

మొక్కజొన్న పంటలకు యాజమాన్య పద్ధతులతో పాటు పోషక విలువలను సకాలంలో అందించిన పటే పంట దిగుబడులను సాధించవచ్చునని ఏరువాక కేంద్రం సమన్వయకర్త కే లక్ష్మణ్ అన్నారు. మండలంలోని రెల్లివలస మొక్కజొన్న క్షేత్రాలను వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎంవి శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారిని కే నీలమాలతో కలిసి డాక్టర్ లక్ష్మణ్ గురువారం పరిశీలించారు. మొక్కజొన్న క్షేత్రాలలో మొక్కజొన్న పంటలపై తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు తెగుళ్ల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. మొక్కజొన్న పంటలో బాస్వరం పోషక లోపాలను గుర్తించడమే కాకుండా మొక్కజొన్న మొదటి దశలో 15 - 25 మద్య కాల వ్యవధిలో కాండం తొలిచి పురుగు ఉధృతి అధికంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటి నివారణకు తీసుకోవలసిన చర్యలపై కూడా అవగాహన కల్పించారు. అలాగే మొక్కజొన్నకు ఒకప్పుడు కత్తెర పురుగు ఉదృతంగా ఉండేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేనప్పటికీ ముందు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని రైతులకు దృశ్య నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయ అధికారులు నీలిమ కూడా పాల్గొన్నారు.

# ఎస్ డబ్ల్యు పి సి షెడ్లు తనిఖీ



**బాడంగి, జనవరి 30, మేజర్ న్యూస్:**

పంచాయతీరాజ్ కమిషనర్ మరియు రూరల్ డెవలప్మెంట్ వారు ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ప్రతీ గ్రామ పంచాయతీ లో చెత్త నుండీ సంపద సృష్టించే కేంద్రాలను తప్పనిసరిగా వాడుకలో కి తీసుకు రావాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు గురువారం ఆయన ముగడ మరియు భీమవరం గ్రామాల్లో గల ఎస్ డబ్ల్యా పిసి షెడ్లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పంచాయతీ లలో తప్పనిసరిగా ఈ షేడ్స్ ను వినియోగంలోకి తేవాలని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ ప్రజా ప్రతినిధులు డి పి ఆర్ విజయనగరం జిల్లా నోడల్ పిఎస్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే శంభంగి



**బొబ్బిలి, జనవరి 30, మేజర్ న్యూస్:**

అహింస సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు అందించిన గొప్ప మహనీయుడు మహాత్మా గాంధీ అని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి రోజున అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం బొబ్బిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే శంబంగి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శంభంగి సోదరుడు వేణు గోపాల్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ , బాడంగి జెడ్పీటీసీ రామారావు మండల వైఎస్సార్ సీపీ నాయకులు తమ్మిరెడ్డి దామోదర్, రామభద్రపురం మండలం నాయకులు రాయలు తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విజయవంతం



**రణస్థలం, డిసెంబర్ 31, మేజర్ న్యూస్ :**

జె ఆర్ పురం పట్టణం బంద్ సంపూర్ణంగా విజయవంతం అయింది. మండల కేంద్రములో జె ఆర్ పురం లో 16 నెంబర్ జాతీయ రహదారిపై తలపెట్టిన ఫ్లైఓవర్ పనులను వ్యాపారులు, ప్రజలతో చర్చించ కుండా సర్వే చేయడాన్ని నిరసిస్తూ గురువారం చేపట్టిన పట్టణ బంద్ సంపూర్ణంగా విజయవంతం అయ్యింది. అన్ని వర్తక వ్యాపారాలు, ప్రజలు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్ లో పాల్గొన్నారు. అదేవిధంగా పబ్లిక్, ప్రైవేట్ బ్యాంక్స్, వివిధ సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా హైవే పై ర్యాలీ గా వెళ్లి రణస్థలం తహసీల్దార్ ప్రసాదరావు కు వినతి పత్రం అందజేసి అందరి ఆందోళనను విన్నవించారు.. ఇదే విషయం హైవే అధికారులతో మాట్లాడటం జరిగిందని.. త్వరలో సమావేశం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు..ఈ బందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు తెలిపిన నాయకులు, వ్యాపారులు, పోలీస్ సిబ్బందికి కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.. పోలీస్ వారి సూచనల ప్రకారం భవిష్యత్ కార్యక్రమాలు చేసుకోవాలని చిరంజీవి కోరారు.

# విద్యా వ్యవస్థలో అవినీతిపై ఉద్యమం.

## - వినియోగదారుల హక్కుల పరిషత్ నిరసన

జనవరి 30 మేజర్ న్యూస్...




విద్యావ్యవస్థలో పెరుగుతున్న అవినీతిపై జాతీయస్థాయిలో ఉద్యమాన్ని చేపడుతున్నట్లు వినియోగదారుల హక్కుల పరిషత్తు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వికాస్ పాండే తెలిపారు. విశాఖ నుండి జనవరి 30వ తేదీ వరకు జాతీయస్థాయిలో ఈ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు విశాఖలో జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద జరిగిన మీడియా సమావేశంలో తెలియజేశారు. లక్షల్లో ఫీజులు చెల్లిస్తున్న విద్యార్థులు సరైన విద్య లభించడం లేదన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న వారిపై ప్రభుత్వం కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతులు లేని స్కూలు, విద్యాసంస్థలకు, సరైన వసతులు కల్పించిన విద్యాసంస్థలకు కూడా ప్రభుత్వం అనుమతులను మంజూరు చేయడం విచారకరమన్నారు. జాతీయ స్థాయిలో జరిగిన సర్వేలు ప్రకారం విద్యాసంస్థల్లో పిల్లల ఫీజుల విషయంలో మానసికంగా వేధించడం ఒక్కొక్కసారి ఫీజులు చెల్లించడం లేట్ అయితే విద్యార్థులను చిత్రహింసలు చేయడం తమ దృష్టికి వచ్చాయన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు పి వి జి విశ్వనాథ్ మాట్లాడుతూ విశాఖపట్నం నుండి ప్రారంభమయ్యే ఈ ఉద్యమాన్ని జాతీయస్థాయిలో బలోపేతం చేస్తామని విద్యార్థులందరకి న్యాయం జరగడమే తమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు. దొడ్డి చంద్రశేఖర్ మాట్లాడుతూ త్వరలో అన్ని రాష్ట్రాల నుండి జిల్లాలలోని కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా అందరికీ విద్యా హక్కు చట్టం గురించి అవగాహన కల్పించి ప్రభుత్వ ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న వారి తల్లిదండ్రులు నేరుగా ఈ నెంబర్ను 99636 33653 సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా వికాస్ పాండే తెలిపారు. కార్యక్రమంలో చాంద్, ఏ చంద్రశేఖర్, కేకే చాంద్, విద్యాసాగర్, లీగల్ సెల్ అడ్వైజర్ సుకన్య, వెంకటలక్ష్మి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సంఘ నియోజవర్గ అధ్యక్షుడిగా తోట చైతన్య.

సీతానగరం జనవరి 30 మేజర్ న్యూస్......



నవ్యాంధ్ర ప్రదేశ్ నిరుద్యోగ సంఘం తరఫున నుండి పార్వతిపురం మన్యం జిల్లా పార్వతిపురం నియోజకవర్గం అధ్యక్షుడిగా తోట చైతన్య ను నియమిస్తూ ఈ మేరకు ఆ యూనియన్ సంఘాల నుండి ఆదేశాలు ఆయనకు అందాయి. ముందుగా రాష్ట్ర అధ్యక్షులు అయిన సాతులూరి కుమార్ కు చైతన్య ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలియజేసినట్లు గురువారం స్థానిక విలేకరులకు ఆయన తెలిపారు . అనంతరం చైతన్య మాట్లాడుతూ పార్వతిపురం నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులు తరఫున ఎప్పుడైనా రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు నియోజవర్గంలో నేను కష్టపడి పని చేస్తాను అని అలాగే నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

# బడిదేవరకొండ తవ్వకాల అనుమతులు రద్దు చేయాలి.

## -పార్వతీపురం ఐ టి డి ఏ కార్యాలయంపలు సంఘాలు వద్ద ధర్నా

పార్వతీపురం, జనవరి 30, మేజర్ న్యూస్ :





బడిదేవరకొండ తవ్వకాల అనుమతులను రద్దు చేయాలనీ అఖిల భారత వ్యవసాయ సంఘం, అఖిలభారత రైతు కూలి సంఘం, గిరిజన సంక్షేమ సంఘం, అయ్యార్ల సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం,సి పి ఐ సంఘం,ప్రగతి శీల మహిళా సంఘం, ఏ పి రైతు సంఘం నాయకులు, బొత్స నర్సింగరావు, ఉయ్యాక ముత్యాలు,మూడడ్ల కృష్ణ మూర్తి,పాలక రంజిత్ కుమార్, శ్రీను నాయుడు,పోలా రమణి, పి సంఘం, తోట జీవ డిమాండ్ చేస్తూ స్థానిక ఐ టి డి ఏ కార్యాలయం అడవి తల్లి విగ్రహం వద్ద గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మండలం కోరి రెవిన్యూ పరిధిలో "బడి దేవరమ్మ "కొండ మైనింగ్ తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల అనుమతులు రద్దు చేయాలని కొండ పరిసర ప్రాంత గిరిజనులు, కొండ పరిరక్షణ కమిటీ నాయకులు డిమాండ్ చేసారు.ఈ మేరకు పార్వతీపురం ఐ టి డి ఏ కార్యాలయం "అడవి తల్లి "విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.కొండ పై గిరిజనులకు "పోడు "ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇచ్చిన చోట మైనింగ్ తవ్వకాలకు ఎలా అనుమతి ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేసారు.కొండ పై మైనింగ్ కు ఇచ్చిన అన్ని రకాల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేసారు.ఐ టి డి ఏ అధికారులు గిరిజనులకు రక్షణ గా ఉండాలని విజ్ఞప్తి చేసారు.తవ్వకాలకు కనీసం అభిప్రాయ సేకరణ కూడా చేపట్టలేదని అన్నారు. అక్కడి గిరిజనులు, రైతులు "బడి దేవ రమ్మ"కొండ ను "దేవత" గా కొలుస్తారని ప్రజల మనోభావాలు కూడా పరిగణలోకి తీసుకోకుండా అడ్డగోలుగా తవ్వాకాలకు అనుమతులు ఇచ్చి వ్యవసాయం, పర్యావరణం, గిరిజన బ్రతుకులు నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.అనంతరం ధర్నా వద్దకు వచ్చిన ఐ టి డి ఏ,ఏ పీ ఓ మురళీ ధర్, ఏ ఓ ప్రసాద్ లకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమం లో కొండ పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు మూడడ్ల కృష్ణ మూర్తి ఏపీరైతుసంఘం,బొత్సనర్సింగరావు,అఖిల భారత రైతు కూలీ సంఘం,పీ. శ్రీను నాయుడు, ఉయక ముత్యాలు, ఎమ్, భాస్కరావు బాషా,రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్,పాలక రంజిత్ కుమార్ గిరిజన సంక్షేమ సంఘం,పీ. సంఘం,అఖిల భారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం,అయ్యార్ల,బుడితి అప్పల నాయుడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,తోట జీవ సీ పీ ఐ,పోలా రమణి,ప్రగతి శీల మహిళా సంఘం,గరుగుబిల్లి సూరయ్య, పాల మెట్ట రాము,వ్యవసాయ కార్మిక సంఘం నారాయణ పురం రాజు,అఖిల భారత రైతు కూలీ సంఘం తదితరులు పాల్గొన్నారు.

# అరకొర పిల్లలతో అంగన్వాడీలు వెల వెల

## -కొన్ని చోట్ల మినీ అంగన్వాడీ లుకు కూడా పిల్లలు లేరు .

## -కూర ఖర్చు కన్నా మసాలా ఖర్చే ఎక్కువన్న సామెతను తలపిస్తున్న కేంద్రాలు. -దృష్టిపెట్టని ఐ సి డి యస్ అధికారులు.

## -విద్యా వ్యవస్థలో విలీనం చేసే అవకాశం.

మెరకముడిదాం జనవరి 30 మేజర్ న్యూస్.

ఎవ్వరైనా పనికి తగ్గ వేతనం కావాలని కోరు కోవడడం లో తప్పులేదు. ఆదిశగా పోరాటాలు చేసి హక్కులు కార్యసాధన చేసుకోవడం వారి ప్రాధమిక హక్కు. కోర్కెలు పోరాడి సాధించుకున్న సంఘటనలూ ఉన్నాయి. అయితే ప్రభుత్వం, కూడా అందుకు అనుగుణంగానే నడుస్తోందని చెప్పడానికి, ఇటీవల విద్యా వ్యవస్థలో తీసుకు వస్తున్నసమూల మార్పులే ఉదాహరగా చెప్పవచ్చును. ఇటీవల రాబోయే విద్యా సంవత్సరమునకు విద్యా వ్యవస్థలో సర్దు బాటు పేరుతో పాఠశాలల కుదింపు పేరిట ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుసింది. అదశలో అంగన్వాడి కేంద్రాలుపై కూడా ఈరకమైన సర్దు బాటు ఉంటుందని సమాచారం. అసలు విషయానికీ వస్తే అంగన్వాడీ కేంద్రాల్లో రెండు రకాల కేటగిరీలు ఉన్నాయి. మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు, మినీ కేంద్రాలు. అయితే అప్పట్లో మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మంజూరు కాబడినవి ఇప్పుడు పిల్లలులో హెచ్చు తగ్గులు వచ్చినా వాటిన అలానే కొనసాగించడం పై విమర్శలు వస్తున్నాయి. కొన్ని కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, టి హెచ్ ఆర్ పిల్లలు, ఫ్రీ స్కూల్ పిల్లలు ఇలా అందరూ కలిసిన పట్టు మని పది మంది కూడా లేని పరిస్థితి. కొన్నిచోట్ల అంతకన్నా తక్కువ ఉన్న కేంద్రాలు కూడా ఉన్నట్లు సమాచారం. దీని వల్ల "కూర ఖర్చు కన్నా మసాలా ఖర్చు" ఎక్కువన్న విమర్శలు వస్తున్నాయి. కొన్ని కేంద్రాల అయితే మినీ అంగన్వాడీ కేంద్రాలు కు కూడా సరిపడా పిల్లలు లేరని తెలుస్తోంది. గ్రామాల్లో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం ను అందించాలనే సదుద్దేశం తో ప్రభుత్వాలు అమలు చేస్తున్న అంగవ్యాడీ కేంద్రాలే ఇందుకు ఉదాహరణగా నిలుస్తున్నాయని చెప్పడం లో అతిశయోక్తి లేనే లేదు. ప్రస్తుతం కొన్ని చోట్ల మినీ అంగన్వాడీ కేంద్రాలు కు కూడా పిల్లలు సరిపోక పోయిన చోట్ల కూడా మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగానే నడుస్తున్నట్లు సమాచారం. ఆలాంటి కేంద్రాల్లో అందులో పనిచేసే ఉద్యోగులు వేతనం ఖర్చు చూస్తే," కూర ఖర్చు కన్నా మసాలా ఖర్చే" ఎక్కువ గా ఉందని విమర్శకులు నుండి విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. దీంతో ప్రభుత్వ ధనం వృదా అవుతుందన్న విమర్శలూ లేక పోలేదు. విద్యాశాఖలో ఎప్పటికప్పుడు పిల్లల సంఖ్య ను బట్టి రేషనలైజేషన్ చేస్తున్నప్పుడు మరి అంగన్వాడీ కేంద్రాల కు ఆ సర్దుబాటు ఎందుకు వర్తించదని పలువురు చర్చించు కోవడం తో ఆ శాఖలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైనట్లు సమాచారం. నేడో, రేపో విద్యాశాఖలో సమూల మార్పులు జరిగనున్నట్లు, అంగన్వాడీ కేంద్రాల్లో మార్పులు చేర్పులు జరిగే అవకాశం కూడా లేక పోలేదని అదికార వర్గాల నుంచి అందిన సమాచారం ను బట్టి తెలిస్తోంది.

# పార్వతీపురం జిల్లా నూతన బాధ్యతలుస్వీకరించిన అదనపు ఎస్పి శ్రీమతి ఎల్ నాగేశ్వరి



పార్వతీపురం, జనవరి 30, మేజర్ న్యూస్ :

పార్వతీపురం మన్యం జిల్లా అదనపు ఎస్పి డాక్టర్ ఓ దిలీప్ కిరణ్ కి ఏసీబీ, విజయవాడ బదిలీ అయినందున అతని స్థానంలో నూతనంగా అదనపు ఎస్పీ అడ్మిన్ గా శ్రీమతి ఎల్ నాగేశ్వరి బాధ్యతలను గురువారం జిల్లా కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాద్యతాయుగంగా పనిచేసి లా %ಽ% ఆర్డర్ ను కాపాడుతామన్నారు. జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కట్టుబడి పనిచేస్తామన్నారు. పోలీస్ సిబ్బంది తో కలసి మెలసి పనిచేస్తామన్నారు.

# వైసిపి బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తా.

## -పార్టీకి అందించిన సేవలను గుర్తించిన అధిష్టానానికి కృతజ్ఞతలు.

## -వైసీపీ పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి.



పలాస,జనవరి 30, మేజర్ న్యూస్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని,పార్టీకి చేసిన సేవలను గుర్తించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని,వైసిపి పలాస పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి అన్నారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నూతన అధ్యక్షులుగా మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆశీస్సులతో ఇటీవల నియమితులైన శిష్టు గోపి ని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస పట్టణ యువత గురువారం దుశ్శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ కోసం,డాక్టర్ సీదిరి అప్పలరాజు కోసం,టౌన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో మరింత సమయం కేటాయించి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు.ప్రజల అభిమానం పొంది,పార్టీ విజయానికి కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి వాసు,బోనెల గణపతి,లండ పాపారావు,నెయ్యల శివకుమార్,నందిగాం.ప్రసాద్,తోట సోమేశ్,కొవ్వురు.రాజేష్, కరుమూజు.లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

## -జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం టౌన్ , జనవరి30, మేజర్ న్యూస్ :

మహాత్మా గాంధీ ఆశయాలు గొప్పవని, ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం మహాత్మా గాంధీ తపించారని పేర్కొన్నారు. సత్యగ్రహమే ఆయుధంగా, అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో సమాజ శ్రేయస్సుకు ప్రతీ పౌరుడు పాటుపడాలన్నారుఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పి. రవీంద్ర , నాగులపల్లి ప్రసాద్ , సిరిపురపు దేవుడు, ఎంటి రాజేష్, పి.అభిలాష్, ఎమ్.పవన్ కుమార్, పృథ్వీ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు..

# అంగన్వాడి కేంద్రాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

## -జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ టి కనకదుర్గ

## -గర్భిణీలు,బాలింతల్లో రక్తహీనత నివారణే ప్రభుత్వ ధ్యేయం

## -అంగన్వాడీ కేంద్రాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి... పిడి డాక్టర్ కనకదుర్గ



గరుగుబిల్లి, జనవరి 30, మేజర్ న్యూస్:

అంగన్వాడి కేంద్రాల రికార్డు లను సక్రమంగా నిర్వహించాలని పార్వతీపురం మన్యం జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ టి కనకదుర్గ అన్నారు. మండల పరిధిలోని పెదగుడబ, ఉల్లిభద్ర, గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను గురువారం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కనకదుర్గ ఆకస్మికంగా తనిఖీ చేశా రు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లోని పలు రికార్డులను పరిశీ లించడంతో పాటు రికార్డులో ఉన్న మేరకు స్టాకు వివరాలను సరిచూశా రు. అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లల ఎత్తు, బరువులను రికార్డుల్లో నమోదైన ఎత్తు, బరువులను సరి చూశారు. అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ టి కనకదుర్గ మాట్లాడుతూ గర్భిణీలు ,బాలింతల్లో రక్తహీనత నివారణే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొ న్నారు. ఈమేరకు అంగన్వాడీ కేంద్రా ల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహార మును గర్భిణీలు, బాలింతలు, విధి గా తీసుకోవాలని కోరారు. గర్భిణీలు బాలింతలకు పోషకాహారంపై అంగ న్వాడీ సిబ్బంది మరింత అవగాహన కల్పించాలని తెలిపారు. ఈకార్య క్రమంలో పెదగుడబ ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, అంగ న్వాడీ వర్కర్లు చింతాడ గౌరమ్మ, మరడాన కల్పన, ఎస్ లావణ్య, తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ వర్ధంతివేడుకలు

## -సి ఆర్ పి బోను రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం

## -గిజబ గ్రామంలో మరడాన గౌరీశంకర రావు ఆధ్వర్యంలో గాంధీజయంతి వేడుకలు



గరుగుబిల్లి, జనవరి30, మేజర్ న్యూస్:

మండల పరిధిలోని గొట్టి వలస,గిజబ,గ్రామాల్లో గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈసంద ర్భంగా సి ఆర్ పి బోను రామకృష్ణ, మరడాన గౌరీ శంకర్రావులు మహ త్మాగాంధీ విగ్రహంకు పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో సి ఆర్ పి బోను రామకృష్ణ మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశానికి స్వాతం త్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు మహాత్మాగాంధీ అని తెలిపారు. తన తుది శ్వాస వరకు శాంతి, అహింసా మార్గాలను ప్రచారం చేశారన్నారు. మరడాన గౌరీశంకర్రావు మాట్లాడు తూ మహాత్మాగాంధీ గ్రామ స్వరా జ్యాన్ని తీసుకురావాలని కోరుకున్నా రని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, గ్రామాలు స్వయంసమృద్ధి సాధించా లని ఆకాంక్షించారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో పలువురు గ్రామ స్తులు పాల్గొన్నారు

# కుంభ మేళాకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

## -ఫిబ్రవరి 4, 8, 12వ తేదీల్లో బస్సులు, ఆర్టీసీ విశాఖ జిల్లా అధికారి అప్పలనాయుడు

విశాఖపట్నం, మేజర్ న్యూస్ , జనవరి 30:

యూపీలోని ప్రయాగ్ రాజ్లో జరుగుతున్న కుంభమేళాకు విశాఖ నుంచి ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్టు ఆర్టీసీ జిల్లా అధికారి బి. అప్పలనాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యాత్ర కోసం సూపర్ లగ్జరీ (2ప్లస్ 2 పుష్ బ్యాక్) బస్సుల్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రయాగ్ రాజ్తో పాటు అయోధ్య, వారణాసి పుణ్యక్షేత్రాల్ని కూడా దర్శించుకునేలా రానుపోను 7 రోజుల యాత్రా షెడ్యూల్ రూపొందించామన్నారు. యాత్రలో భాగంగా ప్రయాగ్ రాజ్, కాశీ క్షేత్రాల్లో ఒక రోజు బస ఉంటుందని, వసతి, భోజన సదుపాయాలు ప్రయాణికులే చూసుకోవాలన్నారు. 34మంది కలిసి వస్తే వారికి అనుకూలమైన రోజు బస్సు బయల్దేరుతుందని పేర్కొన్నారు. 34మందికి, 7రోజుల యాత్రకు రూ.2.74లక్షల చార్జీ నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 90522 27083, 99592 25594 సంప్రదించవచ్చని, ఆర్టీసీ వెబ్సైట్ను కూడా ఆశ్రయించొచ్చని, కేవలం ఒక టిక్కెట్టు కోసం అయితే మాత్రం రూ.8 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సమీప బస్ స్టేషన్, ఆర్టీసీ టికెట్ బుకింగ్ ఏజెంట్ల వద్ద టికెట్ పొందవచ్చన్నారు. మహా కుంభమేళాకు విశాఖ డిపో నుంచి ఫిబ్రవరి 4, 8, 12వ తేదీల్లో బస్సులు బయల్దేరతాయని, సమయానుకూలంగా సర్వీసుల సంఖ్య పెంచడం, రద్దు చేసే అవకాశాలూ ఉంటాయన్నారు.

# గాంధీ మహాత్ముని సేవలను భారతీయులు గుర్తించాలి.





**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు.**

గుమ్మలక్ష్మీపురం. జనవరి 30, (మేజర్ న్యూస్).

భారతదేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు ఎంతో కృషి చేసిన గాంధీ మహాత్ముని సేవలను భారతీయుడు ఎన్నటికీ మరువకూడదని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీ వరం అన్నారు. గురువారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా హిస్టరీ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, గాంధీ మహాత్మునికి దేశానికి ఎన్నో సేవలను చేసిన ఘనత దక్కుతుందని అన్నారు. ఆయన చేసిన సేవలను దేశం ఎన్నటికే మరవకూడదని అన్నారు. ప్రత్యేకంగా విద్యార్థి లోకం గాంధీ మనకుని ఎన్నటికీ మరువకూడదని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో చదువుతున్న విద్యార్థి గాంధీ వేషధారణలో స్వచ్ఛత గురించి అవగాహన పరచారు. అనంతరం కళాశాలలో మహాత్ముని వర్ధంతి సందర్భంగా పలు మొక్కలను నాటారు. అనంతరం కళాశాల చరిత్ర అధ్యాపకురాలు శ్రీవాణి గాంధీ మహాత్ముని సూత్రాలను విద్యార్థులంతా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సత్య రావు, కృష్ణారావు, సింహాచలం, వైస్ ప్రిన్సిపాల్ రామయ్య, మిగిలిన అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# జాతిపిత గాంధీజీ మహాత్ముని సాక్షిగా ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని మానవహారం



జనవరి 30, (మేజర్ న్యూస్).

ఈరోజు గాంధీ మహాత్ముడి వర్ధంతి ఈ సందర్భంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మహాత్ముడికి ఏపీ మెప్మా ఆర్పీ ఎంప్లాయిస్ యూనియన్ , (సీఐటీయూ) విశాఖ జిల్లా కమిటీ తరపున నివాళులు అర్పించాం. గాంధీ మహాత్ముడు సాక్షిగా చంద్రబాబు నాయుడు గారు ఎలక్షన్ ప్రచార సమయంలో చేసిన వాగ్దానం నెరవేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, కాల పరిమితి సర్కులర్ రద్దు చేస్తామని, కనీస వేతనాలు అమలు చేస్తామని, వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో వేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని చెప్పి కోరుతున్నాం. రాష్ట్రంలో ఎక్కడ అమలు చేయని ఈ మూడు సంవత్సరాల కాలపరిమితి సర్కులర్ను జీవీఎంసీ పరిధిలో అమలు చేస్తామని పిడి గారు సత్యవేణి గారు చెప్పారు, అటువంటి సర్కులర్ అమలు చేయటం లేదు, అటువంటి ఆలోచన మాకు లేదు అని చెప్పి ఎడిసి రమణమూర్తి గారు చెప్పారు. ఈ రకంగా రెండు మాటలు మాట్లాడటం వలన మేము తీవ్ర ఆందోళన చెందుతున్న. అలాగే ఈరోజు జీవీఎంసీ మేయర్ హరి వెంకట్ కుమారి గారికి కూడా మా సమస్యలపై వినతిపత్రం సమర్పించాం. ఆమె కూడా అధికారులతో మాట్లాడి మాకు ఉద్యోగ భద్రత కల్పించే విషయమై సమగ్ర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్పీల సమస్యలపై నిర్దిష్టమైన చర్యలు చేపట్టి, 3సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్అన్ని రద్దు చేయాలని, కౌన్సిల్లో ఒత్తిడి తెస్తున్న తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ల యొక్క రాజకీయ ఒత్తిని ఆపాలని, మమ్ములను ప్రభుత్వ ఉద్యోగులుగా చూడాలని, రాజకీయ పార్టీ మనుషులుగా చూడొద్దని కోరుతూ గాంధీ విగ్రహం చుట్టూ ఈరోజు మానవహారం నిర్మించాం. మా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు, మా ఉద్యోగం గ్యారెంటీ అయ్యేవరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వానికి తెలియపరుస్తున్నాం. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి మణి, మల్లీశ్వరి లత, ఝాన్సీ, సత్య వరలక్ష్మి, లక్ష్మి, జయ, ఆదిలక్ష్మి, సన్యాసమ్మ, జ్యోతి రాణి, రత్నాలు, సన్యాసమ్మ, విశాలాక్షి, హిమబిందు తదితరులు నాయకత్వం వహించారు

# రచ్చబండ నిర్మాణం కోసం భూమి పూజ.



డుంబ్రిగుడ, జనవరి 30 మేజర్ న్యూస్:-

మండలంలోని గసభ పంచాయతీ జంగిడివలసగ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో రచ్చబండ నిర్మాణం కోసం ఆ పంచాయతీ సిపిఎం సర్పంచ్ పి సునీత గురువారం భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహించడానికి గ్రామ అభివృద్ధి విషయాలను చర్చించి పరిష్కరించుకోవడానికి రచ్చబండ ఒక వేధిక కానుందన్ని చెప్పారు. ఎంతో మంది రాజకీయ పార్టీల నాయకులు హామీ ఇచ్చి విస్మరించారనీ ,సుమారు రూ2 లక్షలలతో రచ్చబండ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. గ్రామ పంచాయతీ నిధులు సుమారు రూ 20 లక్షల బడ్జెట్ తో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వి జెమ్మ , గసభ మాజీ సర్పంచ్ పి సురేష్ కుమార్, వార్డుమెంబర్స్ పి సత్యనారాయణ, కె క్రిష్ణా, ఫీసా కార్యదర్శి మోస్య, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-సైబర్ నేరం జరిగిన తరువాత బాధపడిన ప్రయోజనం లేదు -జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయస్వరూప్ వెల్లడి -సైబర్ నేరాలపై మండల కేంద్రంలో అవగాహన సదస్సు -పాల్గొన్న స్టేట్ బ్యాంక్ మేనేజర్ హేమంత్ కుమార్, ఏపీజీవీబీ మేనేజర్ దీక్షిత...**




గరుగుబిల్లి, జనవరి 30, మేజర్ న్యూస్:

సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పార్వతిపురం మన్యం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయస్వరూప్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక స్టేట్ బ్యాంక్ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుల ఆధ్వర్యం లో వెలుగు సహకారంతో గురువారం సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈఅవగాహన సద స్సుకు ముఖ్య అతిథిగా హాజరైన లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ స్వరూప్ మాట్లాడారు. ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాలు ప్రజల ను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్ ల ద్వారా సామాజిక మాధ్య మాలలో లింకులను పంపి ఇన్వె స్ట్మెంట్ చేయాలని నమ్మిస్తున్నారని ఈమేరకు సైబర్ నేరాలపై అప్రమత్తం గా ఉంటూ మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని ఈసంద ర్భంగా అవగాహన సదస్సులో పాల్గొ న్న మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ మేనేజర్ హేమంత్ కుమార్ మాట్లా డుతూ ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నా రు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు బ్యాంకు లావాదేవీలకు సంబంధిం చిన ఏమైనా వివరాలు అడిగితే చెప్పవద్దని కోరారు. స్థానిక ఆంధ్రప్ర దేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ దీక్షిత మాట్లాడుతూ ఏ అధికారులు ఫోన్లో వ్యక్తిగత సమాచారం అడగరని ఎవరైనా గాని బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలపమని అడిగితే అటు వంటి సమాచారం చెప్పవద్దని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, ట్రైనర్స్ ప్రసాద్, హరి, ఫణికుమార్, శ్రీనివాస్ తో పాటు వెలుగు సీసీలు చందాన తిరు పతిరావు, బొంగు రామినాయుడు, వి లక్ష్మణరావు, వివో ఏ ఇజ్జు రోతు గౌరి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ





రావికమతం జనవరి 30 మేజర్ న్యూస్:

వైద్యం చేయడమే కాదు సేవ గుణంలో కూడ ముందున్నారని విశాఖపట్నం ప్రభుత్వ మానసిక దివ్యాంగుల వైద్య కళాశాల వైద్యాధికారి పంచాద నాయుడు ఋజువు చేశారు. మానసిక దివ్యాంగ విద్యార్థులకు చికిత్స అందజేస్తున్న వైద్యాధికారి నాయుడు దివ్యాంగ విద్యార్థులకు ఉన్నత విద్యకు చిరు సాయం చేయాలని ఆశయంగా ఉందని హై స్కూల్ ప్రత్యేక ఉపాధ్యాయుడు బొడ్డు మహాలక్ష్మి నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. మేడివాడ హైస్కూల్లో 25 మంది దివ్యంగా విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారని వీరికి పబ్లిక్ పరీక్షలు అత్యధిక మార్కులు సాధించేందుకు స్టడీ మెటీరియల్ ఇచ్చినయెడల మెరుగైన మార్కులు సాధించవచ్చు అని వైద్యాధికారికి తెలియజేశారు. దీనికి స్పందించిన వైద్యాధికారి నాయుడు స్టడీ మెటీరియల్ కొనుగోలు చేసి గురువారం హైస్కూల్ పంపించారు. వీటిని ప్రధానోపాధ్యాయులు రామారావు ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు నాగేశ్వరరావులు దివ్యాంగ విద్యార్థులకు అందజేశారు.

# 1/70 జోలికొస్తే సహించేది లేదు.

డుంబ్రిగుడ, జనవరి 30 మేజర్ న్యూస్:-



గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న 1/70 భూ బదలాయింపు చట్టం జోలికి వస్తే ఎంతటి వారైనా సహించేది లేదని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు టి సూర్యనారాయణ హెచ్చరించారు. 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ఇతరుల అక్రమ కట్టడాలను అరికట్టాలని, సహజ వనరుల దోపిడిని నివారించాలని కోరుతూ గోరాపూర్ ఇసుక రీచ్ గడ్డ వద్ద గిరిజనులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా లాడ్జిలు, రిసార్ట్స్ లు, పెద్దపెద్ద భవంతులు బినామీ పేర్లతో గిరిజనేతరులు వాటిని అరికట్టడంలో రెవెన్యూ శాఖ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తూ వారికి కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. 1/70 చట్టాన్ని సవరించాలని కూటమి ప్రభుత్వం స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడడం సరికాదు అన్నారు. తక్షణమే ఆ వాక్యాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు తదితరులు పాల్గొన్నారు

# దర్జాగా అక్రమ కట్టడాలు. పట్టించుకోని అధికారులు.



డుంబ్రిగుడ, జనవరి 30 మేజర్ న్యూస్:-

1/70 చట్టండి పటిష్టంగా అమలుపరచి గిరిజనేతరుల అక్రమ కట్టడాలను అరికట్టాలని ఒకపక్క గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తుంటే మరోపక్క స్థానిక మండలంలోని అరకు సంత బయలు నేరేడువలస వీధిలో కెవిఆర్ బట్టల షాపు ఎదురుగా ఓ గిరిజనేతరుడు అరకు పాడేరు ప్రధాన రహదారికి అనుకొని అక్రమ నిర్మాణం చేసుకుంటున్నారు. నిత్యం ఈ రోడ్డు గుండానే సంబంధిత అధికారులు రాకపోకలు సాగిస్తున్నారు తప్ప, గిరిజనేతరుల అక్రమ కట్టడాలను మాత్రం నిలుపుదల చేయడం లేదని స్థానిక పలువురు గ్రామస్తులు అంటున్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత బ్రతుకుతెరువు కోసం రోడ్డు కిరువైపులా చిన్న చిన్న దుకాణాలు నిర్మించుకుంటే వెంటనే అక్కడ వాళ్ళు పోయి తొలగించే రెవెన్యూ అధికారులు గిరిజనేతరులు విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న చర్యలు తీసుకోవడం లేదని పలువురు అర్పిస్తున్నారు. తక్షణమే అరకు నేరేడు వలసలు నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. వెంటనే నిలుపుదల చేయాలి:- అరకు సంత బయలు నేరేడు వలస వీధిలో గిరిజనేతరుడు నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని గిరిజన సంఘం మండల నాయకుడు పి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు పక్కనే విచ్చలవిడిగా అక్రమ కట్టడం నిర్మాణం చేస్తున్న సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులు కంటికి కనబడకపోవడం విచారకరమన్నారు. తక్షణమే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో అందులోని చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం

**-గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్**





విశాఖపట్టణం, జనవరి 30 :

మహాత్మా గాంధీజీ జీవిత చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అహింసా మార్గంతో స్వాతంత్ర్య సాధనలో అమోఘమైన పాత్ర పోషించారని కొనియాడారు. మహాత్ముని ప్రస్తావన లేకుండా దేశ చరిత్ర ఉండదని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించడమే నిజమైన నివాళిగా కలెక్టర్ అభివర్ణించారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి మహాత్ముడు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయనతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఏవో ఈశ్వరరావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, విశాఖపట్టణం

# బాపూజీ.. మీరే మాకు ఆదర్శం

**- ఆశయ సాధనలో స్ఫూర్తి- శాంతి సౌభ్రాతృత్వ దీప్తి**

**- సర్వోదయ మండల్ విశాఖ శాఖ అధ్యక్ష కారదర్శులు**



( విశాఖపట్నం )జనవరి30, (మేజర్ న్యూస్)

మాటలోను, చేతలోనూ సంకల్పం సాధించే స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన మీరే మాకు ఆదర్శం స్ఫూర్తి అని సర్వోదయ మండల్ విశాఖ శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా.త్రినాథ్, హేమ వెంకటేశ్వరి లు పేర్కొన్నారు. పూజ్య బాపూజీ వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం జీవీఎంసీ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి సర్వోదయ మండల్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాపూజీ అమర్ రహే.., వినోబా భావే అమర్ రహే నినాదాలు చేశారు. తెలుగు దండు , పరవస్తు పద్య పీఠం వ్యవస్థాపకులు పరవస్తు ఫణి శయన సూరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. శాంతి కానుకత్వం ఆయుధంతో పరమత సహనంతో అందరూ ఒక్కటే సూత్రంతో బాపూజీ సాధించిన స్వరాజ్యం మనకు దక్కిన వారం అన్నారు. ఆయన స్ఫూర్తిని దీప్తిని నిలుపుకుని మంచి సమాజాన్ని నిలుపుకుందామన్నారు. తెలుగు భాషా ఔన్నత్యాన్ని కాపాడుకుందామన్నారు. సర్వోదయ మండల్ విశాఖ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డా.త్రినాథ్, హేమ వెంకటేశ్వరి లు మాట్లాడుతూ గాంధీ జి ఆశయాల సాధనలో ముందు ఉండాలన్నారు. వినోభాభావే స్ఫూర్తితో సాగుదామన్నారు. కార్యక్రమంలో మండలి ఉపాధ్యక్షులు అక్షర సారథి సీనియర్ జర్నలిస్టు బి. ఎస్ చంద్ర శేఖర్, ఇతర సభ్యులు పీవీఆర్ మూర్తి,ఎం.టి. రాజు, డి.తిరుపతి రావు, దప్పు భాను, ప్రసాద్, ధనలక్ష్మి తదితరులు భాగం అయ్యారు. తియ్యగా ఉండే అబద్ధం కంటే చేదుగా ఉండే సత్యం పాటిద్దామనే మహాత్ముని బాటలో నడుద్దామని వీరు పేర్కొన్నారు.

# విద్యాసంస్థల్లో ర్యాగింగ్ మహమ్మారిని తరిమి కొట్టాలి

## -భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ




**నెల్లిమర్ల, జనవరి 30, మేజర్ న్యూస్:**

విద్యా సంస్థల్లో ర్యాగింగ్ మహమ్మారిని తరిమి కొట్టాలని భోగాపురం రూరల్ సిఐ జి. రామకృష్ణ పిలుపునిచ్చారు. నెల్లిమర్ల మిమ్స్ కళాశాలలో ఎస్ఐ బి గణేష్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ర్యాగింగ్ పాల్పడినవారికి కఠినమైన శిక్షలు ఉన్నాయని చెప్పారు. ర్యాగింగ్ కి పాల్పడి చట్టపరమైన కేసుల్లో ఇరుక్కుని జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలని చెప్పారు. ఎస్ఐ బి గణేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ర్యాగింగ్ పై ఫిర్యాదు చేయడానికి వెనకాడకూడదని, ర్యాగింగ్ జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మిమ్స్ డీన్ డాక్టర్ లక్ష్మి కుమార్ పాల్గొన్నారు.

# కాఫీ రైతులకు రూ.50లక్షలు బోనస్

## -ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ వెల్లడి



**పాడేరు జనవరి 30:**

చింతపల్లి ఎకోపెల్పింగ్ యూనిట్కు కాఫీ పళ్లు సరఫరా చేసిన రైతులకు రూ.50 లక్షల మేరకు బోనస్ చెల్లిస్తున్నామని ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్ స్పష్టం చేసారు. గురువారం ఆయన కార్యాలయం లో మాక్స్ సంస్థ ప్రెసిడెంట్, సెక్రటరీ, డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా రైతులకు కిలోకు రూ.44 లు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పుడు కేజీకి అదనంగా మరో ఎనిమిది రూపాయలు బోనస్ గా చెల్లిస్తున్నామన్నారు. గత ఏడాది చెల్లించన బోనస్ కుంటే రెట్టింపు బోనస్ ను రైతులకు అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 621 మెట్రిక్ టన్నుల పార్మెంటు కాఫీని ఐటిసి సంస్థకు విక్రయించామన్నారు. ప్రతీ రైతుకు బోనసు పారదర్శకంగా చెల్లిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వర రావు, మాక్స్ అధ్యక్షులు, కార్యదర్శి, బోర్డు డెరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన ఉండాలి




**నెల్లిమర్ల, జనవరి 30, మేజర్ న్యూస్:**

కుష్టు వ్యాధిపై అందరికీ అవగాహన ఉండాలని లెప్రసీ మిషన్ హీల్ ప్రాజెక్టు మేనేజర్ కిస్మత్ నంద చెప్పారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నెల్లిమర్ల శ్రీ ఆదిత్య విద్యాలయంలో లెప్రసీ మిషన్ ట్రస్టు ఇండియా ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుష్టు వ్యాధి భారినపడ్డ వ్యాధిగ్రస్తులకు ఉచిత చికిత్స అందించడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. శరీరంపై స్పర్శలేని మచ్చలు, కాలు లేదా చేతుల కండరాలు బలహీనంగా ఉండే లక్షణాలు కనిపిస్తే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కుష్టు రహిత జిల్లాగా మార్చడానికి అందరి సహకారం కావాలని కోరారు. అనంతరం ఎస్ఐ బి గణేష్ పాఠశాల ఆవరణలో సంతకాల సేకరణ నిర్వహించారు. అనంతరం పాఠశాల నుంచి పోలీసుస్టేషన్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, ప్రాజెక్టు ప్రతినిధి తాలాడ దీప్తి, సిడిఓ వంశీ, అనిల్, మనోజ్, మెహతార్, పాఠశాల కరస్పాండెంట్ వసాది సూరిబాబు, హెచ్ ఎం వి అమృత పాల్గొన్నారు.



# విధిగా ఎన్నికల నియమావళిని పాటించాలి

**నెల్లిమర్ల, జనవరి 30, మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నియమావళిని పాటించాలని కమిషనర్ కె అప్పలరాజు కోరారు. గురువారం నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి మొయిద జంక్షన్ లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల తొలగింపు కార్యక్రమాన్ని కమిషనర్ పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలని సూచించారు. ఇప్పటి వరకూ రాజకీయ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగిస్తున్నామని, ఎన్నికలు అయ్యేవరకూ ఎవరూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని చెప్పారు. కార్యక్రమంలో ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి




**గాజువాక, జనవరి 30 ,మేజర్ న్యూస్**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని పెదమడక గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెదమడక గ్రామ పెద్దలు,యువకులు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. విందుల చిరు రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని దేశానికి గాంధీ చేసిన సేవలను విద్యార్థులకు వివరిస్తూ కార్యక్రమంలో విందుల సత్యనారాయణ, కొల్లిపాక అప్పారావు, బల్ల పైడిరాజు, అమరపిన్ని వరహాలరావు, కరణం సన్నీ, పలక కొండలరావు, మాడుగుల బుజ్జి, విందుల రాజు, అమరపిన్ని అప్పలరాజు, ఆదాడ నర్సింగ్ రావు, గోట్యాడ నాగేశ్వరరావు, గోక్యాడ భాస్కర్,మింది సతీష్ మరియు పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలపై సి పీ యం జిల్లా నాయకుల ఫైర్..



**కొయ్యూరు జనవరి 30 మేజర్ న్యూస్ :**

గిరిజనుల ఆయువు పట్టు 1/70 చట్టం జోలికొస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలపై సిపిఎం జిల్లా నాయకులు యస్,సూరిబాబు హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులకు రక్షణగా ఉన్న చట్టాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని గిరిజన హక్కులు కాల రాస్తే భవిష్యత్తు తరాలకు మనుగడ ఉండదని హెచ్చరించారు. గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లుతాయని గిరిజన యువతకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే జీవో నెంబర్ 3 చట్టాన్ని పునరుద్దించాలని కోరారు. టూరిజం వల్ల మాకు ఒరిగేది ఏమీ లేదని చట్టం సవరిస్తామని స్పీకర్ చెప్పిన మాటలు వెనక్కి తీసుకోవాలని లేకపోతే పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# బాపూజీ కలలు నెరవేరుద్దాం.

## -అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసీం.



**కె.కోటపాడు, జనవరి30, (మేజర్ న్యూస్)**

పూజ్య బాపూజీ కలలుకన్న పరిశుభ్ర భారతావని సాధనలో మనందరం సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని ఇక్కడి అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాశీం అన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్బంగా అయ్యన్న విద్యా సంస్థల ప్రాంగణంలో గురువారం మహాత్ముని విగ్రహానికి డాక్టర్ ఖాశీం విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, ఇంటి పరిశుభ్రతలను పాటిస్తే స్వచ్ఛ భారత్ కార్యక్రమం సఫలం అవుతుందన్నారు. ఈ సందర్బంగా "స్వచ్ఛ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా స్కూల్ ప్రాంగణంలో "స్వచ్ఛ స్కూల్" కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన మహాత్మా గాంధీ, క్లీన్ అండ్ గ్రీన్ వాలంటీర్స్ వేషధారణలు చూపరులను ఆలోచింపచేశాయి.

# ఘనంగా బొడ్డేడ జన్మదిన వేడుకలు



**మునగపాక జనవరి 30 మేజర్ న్యూస్**

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ న కు వేకువ జామున రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,జన్మదిన వేడుకలు స్థానిక క్యాంప్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు, ముందుగా ఎస్సీ కాలనీలో సర్పంచ్ దిమ్మల అప్పారావు ఏర్పాటుచేసిన కేకును కట్ చేసి, విశాఖ బ్లడ్ బ్యాంక్ ద్వారా సుమారు 50 మంది యువకులు రక్తదానం నిర్వహించారు, అలాగే జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం నిర్వహించారు అలాగే మాజీ మంత్రిలు బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్నాథ్, కరణం ధర్మశ్రీ,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, జిల్లా నాయకులు మలసాల భరత్, డి వి వీ సూర్యనారాయణ రాజు, పాల్గొని మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి విద్యార్థి నాయకుడి నుంచే రాజకీయ లక్షణాలు అలవర్చుకొని ఇ%శీ%తటి జన అభిమానాన్ని సంపాదించుకోవడం సామాన్య విషయం కాదని, చిన్న కార్యకర్త నుంచి, ఏ ఆపద వచ్చినా వెంటనే ఆదుకునే ఆపద్బాంధవుడని అని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు దాసరి అప్పారావు ,దిమ్మల అప్పారావు, బీసెట్టి గంగఅప్పలనాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, మద్దాల నాగఅ ప్పారావు, దొడ్డి వరాహ, దొడ్డి బుజ్జి, పెథకం శెట్టి రామజోగు నాయుడు, కాండ్రేగుల జగన్, పి మంగిరెడ్డి, మొల్లేటి శంకర్, తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా భూ రీసర్వే నిర్వహించాలి



**నెల్లిమర్ల, జనవరి 30, మేజర్ న్యూస్:**

పారదర్శకంగా భూ రీసర్వే నిర్వహించాలని తహశీల్దార్ సుదర్శన రావు కోరారు. నెల్లిమర్ల మండలం బొప్పడాం గ్రామంలో గురువారం నిర్వహిస్తున్న భూ రీ సర్వేని ఆయన పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వేని నిర్వహిస్తుందని అందులో భాగంగానే బొప్పడాం గ్రామాన్ని పైలెట్ గా ఎంపిక చేశారని చెప్పారు. భూ రీసర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రీ సర్వే డీటీ సత్యనారాయణ, సర్వేయర్లు పాల్గొన్నారు.

# 10 వ వార్డు లో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

## - బీసీ సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్



**ఆరిలోవ, జనవరి 30, మేజర్ న్యూస్**

జీవీఎంసీ, 10వ వార్డు రవీంద్రనగర్ జంక్షన్ వద్ద టీడీపీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో సింహాచలం భూములు నివాస స్థలాల క్రమబద్ధికరణ జీవో ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జారీ చేసిన సందర్భంగా తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు కేతా సత్యనారాయణ, బీసీ సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్,తులసి పార్వతి కకిల్లంపల్లి రమణి, కుందూరి కొండమ్మ, మామిడి మోహన్,వీసం అప్పారావు, బర్ల చిన్నా, బుల్లెట్, వెంకటరమణ, నాగరాజు, బుజ్జమ్మ, సంధ్య, వరలక్ష్మి శ్రీదేవి మనమ్మ, సునీత, సంధ్య, దుర్గ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణపర్తిలో పౌర హక్కుల దినోత్సవం



**మునగపాక జనవరి 30 మేజర్ న్యూస్**

మండలంలోగణపర్తి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం గురువారం నిర్వహించారు,ఈ సందర్భంగా అతిథులుగా మునగపాక ఎమ్మార్వో ఎస్ ఆదిమహేశ్వరరావు, ఎస్ ఐ. పి. ప్రసాదరావు ,జనసేన పార్టీ మునగపాక మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ గ్రామంలో ఏదైనా సమస్య తెలిస్తే దానిని మీ గ్రామ పెద్ద మనుషుల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలని, లేదంటే మా దృష్టికి తీసుకొస్తే దళితులు ఎప్పటికప్పుడు తమ సమస్యలను తెలియజేయవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. పౌర హక్కుల సాధనంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాళ్ల చంద్రమోహన్, మారిసెట్టి వెంకటరమణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీను



**మునగపాక జనవరి 30 మేజర్ న్యూస్**

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు, విజయవాడ సచివాలయంలో మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు గురువారం మర్యాదగపూర్వకంగా కలిశారు, ఎలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం ప్రజలు రైతులు జీవనాధారం వరి,చెరుకు, ఇతర కాయకూరలు పండించి జీవనం సాగిస్తారని అన్నారు, వీరికి పంటలు పుష్కలంగా కాలువల ద్వారా నీరు పారే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఏలేరు కాలువ ప్యానల్ ద్వారా పంటలకు నీరు అందించే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మండల దేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు కోరారు అలాగే టిడిపి సభ్యత్వాలు నూటికి నూరు శాతం అయ్యేలా కృషి చేసినందుకు శ్రీనివాసరావు ను అభినందించారు

# పశు వైద్య శిబిరంలో 600 పశువులకు పరీక్షలు



**చీపురుపల్లి జనవరి 30 మేజర్ న్యూస్:**

మండలంలోని రామలింగాపురం గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 600 పశువులకు ఉచితంగా చికిత్సలు నిర్వహించి, నత్తల నివారణ మందులను పంపిణీ చేశారు. జంతు సంరక్షణలో అందరూ సహకరించాలని మండల పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ శారద కోరారు. ఆమె పర్యవేక్షణలో జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా ఉచిత పశు వైద్య శిబిరాల నిర్వహణతో పాటు రామలింగాపురం గ్రామంలో పాఠశాల విద్యార్థులతో ప్లే కార్డ్స్ పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జంతు సంక్షేమం పైన విద్యార్థులకు అవగాహన కల్పించి పాఠశాలలు 7, 8 తరగతిలో చదువుతున్న విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ శారద చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గొర్ల పద్మ , మిరియాల అప్పారావు, పశు వైద్యశాల సిబ్బంది ఎల్ వాసుదేవరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అరబుపాలెంలో మంచినీటి సమస్యకు పరిష్కారం



**మునగపాక జనవరి 30 మేజర్ న్యూస్**

మండలంలో అరబు పాలెం గ్రామంలో మూడో వార్డు పరిధిలో త్రాగునీటి సమస్యకు ప్రజలు ఇబ్బంది పడితే సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు వెంటనే స్పందించి కొత్త పైపులైన్ ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించారు, ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు నిర్వహణ ఎప్పటికప్పుడు మా పాలకవర్గం , వెంటనే చర్యలు తీసుకుంటున్నామని అని అన్నారు, మంచినీరును వృధాచేయకుండా, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలని, ఇల్లు దగ్గర మురికి నీరు నిల ఉండకుండా ఉండాలని సచివాలయం సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణ, సచివాల సిబ్బంది జగదీష్, జై కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## అధికారులను సత్కరించిన "బోడపాటి"





**నక్కపల్లి:( మేజర్ న్యూస్,జనవరి 30)**

విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలు అందుకున్న ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, మూర్తిలను సత్కరించిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి , రాష్ట్రస్థాయి సివిల్ సప్లై డైరెక్టర్ బోడపాటి శివ దత్తు ఘనంగా సత్కరించారు .ఆయనతోపాటు అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, ఉపమాక జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్,.జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, యలమంచిలి చంద్రరావు, తులసీరావు.నానాజీ.గోవిందు.మహేష్. శ్రీను.బంగారి రాజు. జనసేన నాయకులు సత్కరించిన వారిలో ఉన్నారు.

## ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం



**భీమునిపట్న, జనవరి 30, మేజర్ న్యూస్ :**

మహాత్మాగాంధీ 77 వ వర్ధంతి కార్యక్రమం ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదర్శ హిందీ ప్రేమీమండలి గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు హాజరయ్యారు. ముందుగా అధ్యక్షులు కెఎస్ఆ ర్ కృష్ణారావు, గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ అడుగు జాడలలో నడవాలనీ అన్నారు. నేడు భారతదేశంలోనే కాక యురోపియన్ దేశాలలో కూడా గాంధీ యొక్క సిద్ధాంతాలను ఆచరిస్తున్నారనీ చెప్పారు.

## నేడే శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మర్పణ దినోత్సవ కార్యక్రమం




**భీమునిపట్నం, జనవరి 30, మేజర్ న్యూస్ :**

స్థానిక శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకావరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థాన సంఘం,వాసవీ ప్రార్ధన మందిర సంఘం అధ్యక్షులు పూసర్ల శ్రీనివాస్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ముమ్మిడిశెట్టి సునీల్ తెలిపారు. శు క్రవారం ఉదయం 6.30 కు మూలవిరాట్ కు పంచామృత నారికేళ ఫలరస అభిషేకం, 8 గంటలకు సహస్ర నామార్చన, 102 గోత్రీకులకు హెూమం,12 గంటలకు మహా నారాయణ సేవ , సాయంత్రం 6 కు సహస్ర దీపోత్సవం,7 గంటలకు కోలాటం జరుగుననీ అన్నారు. ఆర్యవైశ్యులు విచ్చేసి తీర్ధ ప్రసాదములు స్వీకరించాలనీ వారు కోరారు.

## భీమిలి ఎస్.వి.ఎల్. ఎన్.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీ వర్ధంతి



**భీమునిపట్నం, జనవరి 30, మేజర్ న్యూస్ :**

స్థానిక ఎస్. వి. ఎల్. ఎన్. ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చీడి విష్ణుమూర్తి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలమే మనకి స్వాతంత్రం అని గాంధీజీ జాతికి చేసినటువంటి సేవలను అందరు గుర్తుంచుకోవాలని అతని యొక్క దారి చూపిన మార్గంలో అందరు నడవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం గాంధీజీకి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి సహదేవుడు, ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ బి. ప్రసాద్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ డి ప్రవీణ,డాక్టర్ ఎస్. అప్పలనాయుడు, శ్రీ ఎస్. శ్రీను, అధ్యాపక బృందం, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

### - నివాళులర్పించిన తెదేపా శ్రేణులు



**ఆరిలోవ, జనవరి 30, మేజర్ న్యూస్**

జాతిపిత మహాత్మాగాంధీ 76 వ వర్ధంతి సందర్భంగా 9వ వార్డు సింహగిరి కాలనీ , పెదగదిలి దారిలో ఉన్న గాంధీ విగ్రహానికి జీవీఎంసీ 9వ వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, విశాఖ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, తొమ్మిదో వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్ మహాత్మా గాంధీ విగ్రహాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో విశాఖ జిల్లా కార్యదర్శి ఒమ్మిపోలారావు 9వ, వార్డు ప్రధాన కార్యదర్శి గడ్డవలసవెంకటరావు, ఐ టి డి పి అద్యక్షులు బాదరుబాలరాజు గాడి సత్యం, దువ్వి తాతారావు, 9వ వార్డు మహిళా అద్యక్షురాలు బుడుమూరి బూలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు తురకపూడి బాలస్వామి,యల్లమిల్లి సురేష్, మజ్జి రమణి, నల్లా ఈశ్వరరావు, బట్టాన రాంబాబు, మహిళలలు పాల్గొన్నారు.

## లెప్రసీ నివారణకు చర్యలు చేపట్టాలి

### -జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు








**పార్వతీపురం,జనవరి 30, మేజర్ న్యూస్ :**

లెప్రసీ నివారణ కు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కర రావు పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా గురువారం పార్వతీపురం మండలం బందలుప్పి, బాగువాలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, నర్సిపురం బిసి హాస్టల్ ను, అలాగే పార్వతీపురం జిల్లా ఆసుపత్రిని సెంట్రల్ లెప్రసీ టీచింగ్ అండ్ రీసర్చ్ ఇన్ స్టిట్యూట్ అధికారి డాక్టర్ వీరాకుమార్, జాయింట్ డైరెక్టర్ దేవసాగర్, మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు సందర్శించి లెప్రోసీ గురించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు లెప్రోసీ ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లెప్రోసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్సిడిసి) అమలును అంచనా వేశారు. చికిత్స రిజిస్టర్లను సమీక్షించారు. ఎల్సిడిసి సమయంలో అనుమానిత కేసుల గుర్తింపును అంచనా వేశారు. ఐఇసి కార్యకలాపాలు మరియు ఇంటింటికి అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్యజ్యోతి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్, పిహెచ్సీ వైద్యులు డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్, డాక్టర్ పి. శ్రీకాంత్, సూపర్వైజర్ జయగౌడ్ పిహెచ్సీ సిబ్బంది ఉన్నారు.

## వై. ఎస్. ఆర్. సి. ఆధ్వర్యంలో జీవీఎంసీ 3వ వార్డు లో గాంధీజీ వర్ధంతి



**భీమునిపట్నం, జనవరి 30, మేజర్ న్యూస్ :**

సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి యావత్ భారత్ జాతికి స్వేచ్ఛా, స్వతంత్రియాలను మనకు అందించిన జాతిపిత మహాత్మా గాంధీజీ గారి వర్ధంతి సందర్భంగా గురువారం వై ఎస్ ఆర్ సి పి భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు ఆధ్వర్యంలో భీమిలి గాంధీ పార్క్ లో ఉన్నటువంటి మహాత్మా గాంధీజీ గారి విగ్రహాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాసుపల్లి కొండబాబు, కదిరి ఎల్లాజీ, గౌరి నాయుడు, రాంభుక్త ప్రభాకర నాయుడు, బోని శ్రీనివాసరావు, బాకి రమణ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం పంచ గ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం? కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసిన.కోరాడ రాజబాబు



**ఆనందపురం జనవరి 30 మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఎన్నో సంవత్సరాలుగా మొండి సమస్యగా ఉన్న పంచ గ్రామాల భూ సమస్యని గత %ూ=జూ% ప్రభుత్వం పరిష్కరిస్తామని చెప్పి ఎన్నికలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పరిచిన తర్వాత పూర్తిగా విస్మరించి ప్రజలను మోసం చేయడం జరిగింది. ఆ సమస్యను యువగళం పాదయాత్రలలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత రాష్ట్ర మానవ వనరులు అభివృద్ధి ,ఐటి ,ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు బాధితులను పాదయాత్రలో కల్పించి సమస్యను వారి దృష్టిలో పెట్టగా వారు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ సమస్యను ఎన్నికల హామీగా చేర్చి సత్వరం సమస్యను పరిష్కారం దిశగా అడుగులు వేయడం చాలా ఆనందదాయకం అని సమస్యను ఆయన దృష్టిలో పెట్టి పరిష్కారం దిశగా తీసుకురావడంలో సఫలం కావడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలియజేస్తూ సమస్య పరిష్కారం మార్గంలో ఎన్నో రకాల ఒడిదుడుకులను ఎదుర్కొని ఇరుపక్షాల వారు కోర్టు కేసులను రద్దు చేసుకునేలా ఒప్పించి దేవస్థానం ధర్మకర్త అయిన పూసపాటి అశోక్ గజపతి రాజు గారిని ఒప్పించి 92000 కుటుంబాలకు ఊరట కలిగిస్తూ 12149 ఇళ్ళను క్రమబద్ధీకరిస్తూ దేవస్థానం కోల్పోయిన 420 ఎకరాల భూమికి బదులు అంతే విలువ చేసే 610 ఎకరాల భూమిని ఇవ్వడానికి అంగీకరించిన రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, యువ నాయకులు శ్రీ నారా లోకేష్ గారికి, సమస్యను సత్వర పరిష్కారం దిశగా నడిపిన రాష్ట్ర టిడిపి అధ్యక్షులు వారికి, రెవెన్యూ మంత్రి గారికి ,కూటమి %వీూ% లు మరియు జిల్లా %మీూూ% లకు సమస్య పరిష్కారం కొరకు సహాయపడిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**చీపురుపల్లి జనవరి 30 మేజర్ న్యూస్:**

భారత విద్యార్థి ఫెడరేషన్, గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సమాఖ్య వక్తలు మాట్లాడుతూ స్వతంత్ర అనంతరం భారతదేశంలో మత ఘర్షణలు ఆగాలని మతసామరస్యం వెలగాలని కోరుకొని మతోన్మాది అయిన గాడ్సే చేతిలో హత్య చేయబడ్డ మహాత్ముడికి ఎల్లప్పుడూ నివాళులు అర్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేష్ కోరారు. ప్రజలందరినీ ఏకం చేసి స్వాతంత్రోద్యమం నడపడంలో గాంధీజీ పోషించిన పాత్ర మరువలేనిదని కొనియాడారు. ఇదే సందర్భంలో ఆపదలో ఉన్న వ్యక్తులకు అందించే సాయం రక్తదానమని అది ప్రాణదానంతో సమానమని తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మూడుసార్లు రక్తదాన శిబిరాలు జిల్లాలో అన్నిచోట్ల ఏర్పాటు చేస్తామని దానిలో భాగంగానే గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో రక్తదానం చేసిన విద్యార్థులందరికీ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరపున అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణాజి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సాటివారికి సాయం చేయాలనే దృక్పథం విద్యార్థులకు కలగడం రేపటి మంచి భవిష్యత్తుకు పునాదులన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జె రవి కుమార్, ఎం వెంకీ, జిల్లా సహాయ కార్యదర్శి ఈ వంశీ, జిల్లా కమిటీ సభ్యులు రమణ, రూప, మధు, జగదీష్, నాని, తేజ, పవన్, సాయి, సూర్య, చైతన్య పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో వైసిపి బలోపేతం...

**- దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లికి ఘనసత్కారం...**

**- దక్షిణంలో పలువురికి వరించిన పార్టీ పదవులు.**





ప్రజలు ఆశీస్సులతో మళ్ళీ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ స్పష్టం చేశారు. వైసీపీ పార్టీ కోసం కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు అధిష్టానం పలు అధ్యక్ష పదవులను అందించిందన్నారు. ఈ మేరకు దక్షిణ నియోజకవర్గంలో నూతనంగా అధ్యక్ష పదవులకు నియామకమైన పలువురు పార్టీ శ్రేణులు గురువారం వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిసి గజమాలతో సత్కరించి జై జగన్.. జై వాసుపల్లి అంటూ ఆనందం వ్యక్తం చేశారు. దక్షిణ నియోజకవర్గంలో పార్టీ కష్ట కాలంలో కూడా శ్రమిస్తున్న పలువురి వైసిపి నాయకులను కార్యకర్తలను గుర్తించి అధిష్టానానికి సిఫార్సు చేశారు. ఈ మేరకు జిల్లా వైసీపీ ఇటీవల విడుదల చేసిన పలు పదవులకు దక్షిణం నుండి విశాఖ జిల్లా బీసీ అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్ , సౌత్ బూత్ లెవెల్ ప్రెసిడెంట్ ముజుబ్ ఖాన్, వైయస్సార్ టిఎన్టియుసి అధ్యక్షులు రాజ్ పాత్రుడు, సౌత్ బిసి సెల్ అధ్యక్షులు బొండాడ వెంకటరమణ, సౌత్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ షకిల్, సౌత్ మహిళా విభాగం అధ్యక్షులు వాసుపల్లి బంగారమ్మ, సౌత్ అంగనవాడి వింగ్ అధ్యక్షులు కొంతాల కృష్ణవేణి, సౌత్ సోషల్ మీడియా అధ్యక్షులు మహేష్, సౌత్ వాణిజ్య విభాగం అధ్యక్షులు కడియం ప్రసాద్, సౌత్ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు గోరపాటి శివ ఎన్నికయ్యారు. వీరంతా వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యలతో నిరంతరం కృషి చేయడం గుర్తించడంతో పలు పదవులు వరించాయి. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడం వైకాపా కి కొత్త ఏమీ కాదన్నారు. కూటమి ప్రభుత్వం అబద్దాలతో అధికారంలోకి వచ్చి దాదాపు 8 నెలలు గడిచినప్పటికీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు చేయలేక పోయిందన్నారు. పైగా జగనన్న నేరుగా అందించిన పథకాలు, సచివాలయాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. వాలంటీర్లకు 10,000 పెంచుతామంటూ ఉద్యోగాల్లోంచి తీసేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ లో ఒక్క సిక్స్ కొట్టలేని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటల గారడీతో మభ్యపెడుతుండడం ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. అందుకే మళ్ళీ జగనన్న రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. మళ్లీ వైసీపీకి పూర్వవైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



## చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

**ఆరిలోవ, జనవరి 30, మేజర్ న్యూస్**

సింహాచలం దేవస్థానం భూ సమస్య పరిష్కారానికి జీవో విడుదల చేసిన సందర్భంగా గురువారం విశాఖ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9 వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అహర్నిశలు ఈ సమస్యపై పోరాడిన విశాఖ పార్లమెంట్ సభ్యులు భరత్ కు,విశాఖ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు,విశాఖ పార్లమెంటరీ ఎస్.సి.సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, టిడిపి సీనియర్ నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఒమ్మి పోలరావు , గాడు అప్పలనాయుడు, బాదురు బాలరాజు, తురకపూడి బాల స్వామి, యల్లమల్లి సురేష్, మజ్జి రమణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తెదేపా బలోపేతానికి కృషి చేస్తా..

### ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూస్తా.
### ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు యాదగిరి.



**పలాస,జనవరి 30,మేజర్ న్యూస్.**

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడం తో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు నేరుగా అందేలా చూస్తానని ఎస్సీ,ఎస్టీ,విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు యాదగిరి అన్నారు. పలాస నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడుగా పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామానికి చెందిన వడ్డి యాదగిరి (దాలయ్య)ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కమిటీలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండల్కర్ చైర్మన్ గా ఉంటారని,ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించేందుకు కమిటీ పని చేస్తుందని యాదగిరి తెలిపారు.అంతే కాకుండా జిల్లా దళిత సాధికారిత పార్లమెంట్ సభ్యులుగా,బ్రాహ్మణతర్ల గ్రామ కమిటి ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం పట్ల పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష,టిడిపి పలాస నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి,మాజీ మంత్రి గౌతు శివాజీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పప్పుశెట్టిపాలెం సర్పంచ్ విజయలక్ష్మి,కార్యదర్శి రఘు కలిసి నిధుల దుర్వినియోగం చేసారని ఫిర్యాదు పై విచారణ



**గొలుగొండ మండలం జనవరి 30 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో పప్పు శెట్టి పాలెంపంచాయతీ లో పాలకవర్గం సభ్యులకు తెలియజేయకుండా పాత భవనానికి కొత్తగా నిర్మాణం చేసినట్లు రికార్డులు తయారుచేసి లక్షలు రూపాయలు కాజేశారని గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ వరహాలబాబు కలెక్టర్కి ఇచ్చిన ఫిర్యాదు పై గురువారం ఎంపీడీవో మేరీ రోజా గ్రామంలో విచారణ చేపట్టారు.. గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం పంచాయతీ శివారు జమ్మాదేవిపేట గ్రామంలో గ్రామ ప్రజలు సొంతంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు గ్రామ ప్రజలు అందరూ కలిపి డబ్బులు పోగుచేసికొని పునాది మరియు పిల్లర్లు 2017 సంవత్సరంలో నిర్మాణం చేసుకున్నారు. పంచాయతీలో గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా సర్పంచ్ ను ఎన్నుకోవడంతో ఎన్నికల హామీలో భాగంగా భవనాన్ని పూర్తి చేస్తానని తెలియపరచి సర్పంచ్ గా నియామకం జరిగింది... ఈ గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ సెక్రెటరీ కలిపి గుడిని గుడిలో లింగాన్ని దోచుకునే విధంగా ప్రజల డబ్బుతో నిర్మాణం చేసిన వాటికి కూడా పంచాయతీ నిధులు నుంచి 2,94,000 కాజేయడం జరిగింది. ఈ యొక్క నిధులు దుర్వినియోగంపై విచారణకు వచ్చిన ఎంపీడీవోను మరియు అధికారులు ను కూడా మీరు నన్ను ఏమి చేయలేరు అంటూ సర్పంచ్ భర్త బెదిరించడం, పోతే అధికారులు పోతారు నాకేమీ కాదని ఘర్షణకు దిగారు.. ఈ యొక్క విచారణకు %జీజు% గారికి రాతపూర్వకంగా నోటీసు ఇవ్వనందున ఆమె కూడా హాజరు పరిచి, సంబంధిత అధికారుల పైన సర్పంచ్ పైన చర్యలు తీసుకోవాలని , వెంటనే సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయాలని డిమాండ్ చేసారు.. ఈ యొక్క నిధులు దుర్వినియోగంపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు సరైన రీతిలో స్పందించడం లేదని ఉప సర్పంచ్ వరహాలు బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఈవోపీఆర్డీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్యాం కుమారి, మాజీ సర్పంచ్ గొట్జెటి రాజుబాబు,బెల్లపు కొండలరావు, వార్డు నెంబర్ అడిగర్ల నారాయణ,రాయపురెడ్డి నానిబాబు, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

## క్షేత్ర స్థాయి పర్యటనలో వీఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమీషనర్



ఈ రోజు ఉదయం వీఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమీషనర్ శ్రీ KS విశ్వనాధన్, యుద్ధ హెలికాప్టర్ మ్యూజియం నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పర్యటించి మిగిలిఉన్న పనులను ఒకటి రెండు రోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవంకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధముగా మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ మరియు కమర్షియల్ కాంప్లెక్స్ పనులను కూడా అన్నివిధాల పూర్తి చేయాలని, పచ్చదనం కోసం తగిన విధముగా మొక్కలను నాటాలని డివిజనల్ అటవీ అధికారి శివానీకి సూచించారు. తదుపరి సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో అలాట్మెంట్, లీగల్ , రెవెన్యూ మరియు పరిపాలనా విభాగాల పనితీరును సమీక్షిస్తూ దుకాణదారుల వద్ద పేరుకుపోయిన అద్దె బకాయిలను తక్షణమే వసూలు చేయాలని లేని పక్షంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటన మరియు సమీక్షా సమావేశంలో జాయింట్ కమీషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వహక ఇంజనీర్లు మధుసుధన్, దుర్గాప్రసాద్, రామరాజు, ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు, సహాయ ఇంజనీర్లు, పరిపాలనాధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు.



**పలాస, జనవరి 30.మేజర్ న్యూస్.**

గాంధీజీ వర్ధంతి వేడుకలను పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ముందుగా గాంధీజీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ లు మీసాల సురేష్ బాబు, బోర కృష్ణారావు,కౌన్సిలర్లు గురిటి సూర్యనారాయణ,శార్వాణి గీత, సనపల సింహాచలం,బెల్లాల శ్రీనివాసరావు,సవర సోమేశ్వరరావు, దువ్వాడ శ్రీకాంత్,జోగ త్రివేణి,తంగుడు ఆశాలత,జ్యోతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.అలాగే పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామంలో గాంధీ బజార్ లో గాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో వూన కృష్ణ మోహన్,వూన రత్నాకర్,వడ్డి యాదగిరి,ఆళ్ళ కృష్ణారావు,బమ్మిడి ఆనందరావు,ఆళ్ళ వెంకటరావు తోపాటు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.పలాస మండలం బ్రాహ్మణ తర్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం గాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్వీ రమణ రావు,ఉపాధ్యాయులు బమ్మిడి కిషోర్ కుమార్,ఇ ఈశ్వరరావు,కె శ్రీనివాసరావు,దువ్వాడ జనార్ధనరావు, డి శివ ప్రసాద్,సుధా కుమారి,ఎం అరుణ కుమారి,ఎస్ కృష్ణవేణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన మాకు న్యాయం చేయాలి

### రూరల్ తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన



**ఆరిలోవ, జనవరి 30, మేజర్ న్యూస్**

ఇస్తామన్న ఇల్లు ఇవ్వక పోవడం అన్యాయమని,ఇంకా యెన్నాళ్ళు తిప్పుతారని భూములు కోల్పోయిన రైతులకు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విశాఖ రూరల్ మండలం కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కే వి పి ఎస్)జిల్లా ఉపాధ్యక్షులు,భూములు కోల్పోయిన రైతుల ప్రతినిధి సియ్యాద్రి పైడితల్లి మాట్లాడుతూ కొమ్మాది,బక్కన్న పాలెం, రేవల్లు పాలెం రైతులకు సుమారు 50 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన భూములను,ఏటువంటి నష్ట పరిహారం ఇవ్వకుండా అభివృద్ధి పేరుతో తీసుకున్నారని తెలియచేసారు.అన్యాయానికి,ఆర్థిక నష్టానికి గురి చేసిన అధికారులు,అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులు చివరకు రైతుల భూములలో నిర్మించిన ఇళ్ళు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని తెలియజేశారు. ఈ వయసులో పెద్దవాల్లమని కూడా చూడకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకపై మాకు ఇస్తామన్న ఇల్లు ఇవ్వక పోతే,కార్యాలయం వద్ద నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి ఐ టీ యు నాయకులు డి అప్పలరాజు,రైతులు ఎస్ సోమలమ్మ,అర్జునరావు, ఎస్ అప్పారావు,పైదమ్మ, ఎస్ బంగార్రాజు,కే గౌరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## అభియాన్ఈ.ఈ. మరియు డి ఈ ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ఆధునిక పనులు పరిశీలన



**గొలుగొండ మండలం జనవరి 30 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో జోగుంపేట పంచాయతీలో ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ఆధునిక కరణ పనులను అనకాపల్లి జిల్లా అభియాన్.ఈ.ఈ మరియు డీ.ఈలు పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలని సంబంధించి కాంట్రాక్టర్ ఆదేశించారు గొలుగొండ మండలం జోగంపేట ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ఆధునిక కరణ పనులు పరిశీలించిన అనకాపల్లి జిల్లా సర్వ శిక్ష అభియాన్ ఈ ఈ మరియు డీ ఈ లు

## కిత్తంపేట పాఠశాల ఆవరణలో చెట్లు నరికిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

### సర్పంచ్ రామలక్ష్మి



**రావికమతం, జనవరి 30 మేజర్ న్యూస్ :**

జెడ్ బెన్నవరం పంచాయతీ శివారు కిత్తంపేటలోని పాత యుపి స్కూలు ఆవరణలోని ఖరీదైన చెట్లు ను అక్రమంగా నరికి తరలించే ప్రయత్నం చేస్తున్న వ్యక్తిపై చర్య తీసుకోవాలని గ్రామ సర్పంచ్ పెదిరెడ్ల రామలక్ష్మి గురువారం తహసిల్దారు బివి.రమణకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామం మధ్యలోని మరమత్తుకు గురైన యు.పి స్కూలును కొంత కాలం కిందట మరోచోటకి తరలించారు. ప్రస్తుతం ఆ స్థలం కాలిగా వుంది. ఆ స్థలంలోచింత, అశోక చెట్లును ఎటువంటి అనుమతి లేకుండా టి. అర్జాపురంనికి చెందిన మరిసా చిన్నమనాయుడు అనే వ్యక్తి ఈ పాఠశాల ఆవరణలోని చెట్లు అక్రమంగా నరికించి తరలించుకుపోయేందుకు కలపను సిద్ధం చేసాడని పిర్యాదులో పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు



**గాజువాక, జనవరి 30, మేజర్ న్యూస్**

విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11వేల 440 కోట్లు భారీ ప్యాకేజ్ ను ప్రకటించిన తరువాత తొలిసారిగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను సందర్శించేందుకు నగరానికి విచ్చేసిన కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మలకు కరణం రెడ్డి నర్సింగరావు ఆధ్వర్యంలో విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి రోడ్డు మార్గం ద్వారా స్టీల్ ప్లాంట్ కు వెళ్తున్న కేంద్ర మంత్రులకు షీలా నగర్ కూడలిలో క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసి కేంద్ర మంత్రులను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారి భద్రతకు కట్టుబడి వాహనాలు నడపాలి

### కశింకోటలో రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన.



**కశింకోట(అనకాపల్లి), జనవరి 30, మేజర్ న్యూస్:**

జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు-2025 లో భాగంగా గురువారం కశింకోట మండలంలోని సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ నందు పనిచేస్తున్న సిబ్బందితో కలిసి రోడ్డు పైన ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు కోసం ర్యాలీ చెయ్యడమైందని కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వర్కర్స్ కి హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా వర్కర్స్ కు ఇటీవల జరిగిన లారీ ఆక్సిడెంట్స్ కోసం చెప్పి అవగహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఎస్ఐలు కే లక్ష్మణ రావు, పీ మనోజ్ కుమార్, జీఎం ప్రసాద్, ఏజీఎం పాండురంగారావు, సిబ్బంది పాల్గొన్నారు..

## కుష్టి వ్యాధి నివారణ వారోత్సవాలు....



**పార్వతీపురం రూరల్, జనవరి 30, మేజర్ న్యూస్:**

లెప్రసీ నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం పార్వతీపురం మండలం బందలుప్పి, బాగువాలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, నర్సిపురం బిసి హాస్టల్ ను, అలాగే పార్వతీపురం జిల్లా ఆసుపత్రిని సెంట్రల్ లెప్రసీ టీచింగ్ అండ్ రీసర్చ్ ఇన్ స్టిట్యూట్ అధికారి డాక్టర్ వీరాకుమార్, జాయింట్ డైరెక్టర్ దేవసాగర్, మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు సందర్శించి లెప్రోసీ గురించి పరిశీలించారు. ఈసందర్భంగా వారు లెప్రోసీ ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. లెప్రోసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్సిడిసి) అమలును అంచనా వేశారు. చికిత్స రిజిస్టర్లను సమీక్షించారు. ఎల్సిడిసి సమయంలో అనుమానిత కేసుల గుర్తింపును అంచనా వేశారు. ఐఇసి కార్యకలాపాలు మరియు ఇంటింటికి అవగాహన కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్యజ్యోతి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్, పిహెచ్సీ వైద్యులు డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్, డాక్టర్ పి. శ్రీకాంత్, సూపర్వైజర్ జయగౌడ్ పిహెచ్సీ సిబ్బంది ఉన్నారు.

## రథసప్తమి ఉత్సవాలకు దానేటి సైతం

### - కమిషనర్ కు రూ.50 వేల చెక్కు అందజేత



**శ్రీకాకుళం జనవరి 30 మేజర్ న్యూస్:**

ఆరోగ్య ప్రదాత, ప్రత్యక్ష దైవం అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి ఉత్సవాలకు జనసేన నాయకులు, ప్రముఖ గైనిక్ వైద్య నిపుణులు నేను సైతం అంటూ ముందుకు కదలారు. ఈ సందర్భంగా డాక్టర్ దానేడు శ్రీధర్ చాంబర్ లో కార్పొరేషన్ ఆర్ ఐ ఉమామహేశ్వరరావుకు రూ. 50వేల చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ రథసప్తమి ఉత్సవాలను రాష్ట్ర పండుగ నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం నగర సుందరీకరణకు శ్రీకారం దిద్దిన కేంద్ర రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చం నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్యే గొండు శంకర్ ల అభినందనలు తెలిపారు. ఈ ఏడాది నిర్వహించే రథసప్తమి వేడుకలు సిక్కోలు ఆధ్యాత్మిక చరిత్రలో కలికితురాయిగా నిలిచిపోతుందని ఆకాంక్షించారు. శోభాయాత్ర, క్రీడా పోటీలు, లేజర్ షో, పలు సంస్కృత కార్యక్రమాలతో భక్తులకు ఉల్లాసాన్ని కలిగించేలా కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించిన జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పామాయిల్ ప్లాంటేషన్ ద్వారా అధిక ఆదాయం

## టెన్త్ లోఉత్తీర్ణత శాతాన్ని పెంచండి... ఐటీడీప పీవో సి యశ్వంత్ కుమార్ రెడ్డి

సీతంపేట జనవరి 30 మేజర్ న్యూస్

పామాయిల్ ప్లాంటేషన్ ద్వారా గిరిజన రైతులకు అధిక ఆదాయం చేకూరుతుందని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన చిన్నబగ్గ గ్రామంలో పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు.పామాయిల్ ప్లాంటేషన్ ను గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీతో ఇస్తున్నట్లు పీవో తెలిపారు. చిన్నబగ్గకు చెందిన గిరిజన రైతుకు ఎకరాకి 50 మొక్కలు చొప్పున రెండు ఎకరాల్లో 100 మొక్కలను గురువారం నాటారు. దీనివల్ల ఎక్కువ ఆదాయం గిరిజన రైతులకు లభిస్తుందని పీవో అన్నారు.అనంతరం చిన్నబగ్గలోని మినీ అంగన్వాడి కేంద్రాన్ని పీవో పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో అంగన్వాడీలోని చిన్నారులకు అర్థమయ్యేలా చదువు చెప్పాలని అంగన్వాడి వర్కర్ కు సూచించారు. చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పించాలని అన్నారు.తదుపరి మర్రిపాడు పీహెచ్ సీని పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్ సిలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణ బాగుందని అన్నారు.అదే విధంగా పూతికవలస ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సిబ్బందికి సూచించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై



ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో ఉన్న అదనపు తరగతుల భవన సమస్యను, త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.అనంతరం పూతికవలస సబ్ సెంటర్ ను పరిశీలించారు. సబ్ సెంటర్లో రోగులకు ప్రథమ చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతకుముందు సీతంపేటలోని పాత



పనుకువలస వద్ద ఎం ఎస్ ఎం ఇ పార్కు ఏర్పాటుకు కేటాయించబడిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ పార్క్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ వో వెంకట గణేష్, హెచ్ వో జయశ్రీ, శాంతి ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ అప్పలరాజు, ఆర్ఐ, ఏపీఐఐసీ డిప్యూటీ తహసీల్దార్, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలి

### - సి.ఐ, జె. శ్రీనివాసరావు



నరసన్నపేట జనవరి 30 మేజర్ న్యూస్ :

నరసన్నపేట పట్టణం పల్లిపేట జంక్షన్ వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాసరావు, పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించి, కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ నియమ నిబంధన ప్రతి ఒక్కరూ పాటించాలని, వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ బీమా పత్రాలు, లేని వాహనాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అటవీ సంపద ఆవిరైపోతున్న వేళ..

నరసన్నపేట జనవరి 30, మేజర్ న్యూస్:

నరసన్నపేట నియోజకవర్గంలో నాలుగు మండలాలలో అక్రమ కలప రవాణా, వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. అక్రమ కలప వ్యాపారులు సమీప ప్రాంతాల నుండి విలువైన టేకు, మద్ది,



నేరేడు, ఏగిసా మొదలగు కలపను అక్రమంగా అటవీ ప్రాంతాల నుండి సేకరించి సమీపంలోని తోటలలో నిలువచేసి వ్యాపారం నిర్వహిస్తున్నారు. దీనికి అటవీ శాఖ అధికారులు తమ వంతు సహకారాన్ని అందిస్తూ అటవీ సంపదను ఆవిరి చేస్తున్నారు. ప్రకృతి పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్నారు. పోలాకి, నరసన్నపేట, జలుమూరు సారవకోటమండలాల తోటలలోను ఈ కలప నిలువలు అధికంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అటవీ అధికారులు ఈ అక్రమ కలప వ్యాపార దందాపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గాంధీజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం




బాడంగి,జనవరి 30, మేజర్ న్యూస్:

మహాత్మా గాంధీ ఆశయాలు గొప్పవని, ఆధునిక సమాజానికి స్ఫూర్తిదాయకమని ఎన్ ఎస్ ఎస్ పి ఓ డి సూర్యనారాయణ అన్నారు మహాత్మా గాంధీవర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ టు ఆధ్వర్యంలో ఆయన గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసమ సమాజ స్థాపన కోసం మహాత్మా గాంధీ తపించారని పేర్కొన్నారు.సత్యగ్రహమే ఆయుధంగా, అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో సమాజ శ్రేయస్సుకు ప్రతీ పౌరుడు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు

శ్రీకాకుళం, జనవరి 30, మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ వారి ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు స్థానిక సానావీధి వద్ద గల మదర్ థెరిస్సా ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు మాట్లాడుతూ నలుగురికి సేవ చేసే సేవాభావం అందరిలోనూ ఉండాలని వృద్ధులు దేశానికి ఎప్పటికీ భారం



కాదన్నారు. మార్గదర్శి జాతిపిత అయినటువంటి మహాత్మ గాంధీని స్మరించుకుంటూ అతను చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో గల వృద్ధులకు దుప్పట్లను, పండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.ఇందిరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా అరికట్టడంలో ప్రత్యేక దృష్టి

### పట్టు బడిన గంజాయిని ద్వాంసం చేస్తాం ఏ ఎస్ పీ నాగేశ్వరరావు

లక్కవరపుకోట, జనవరి 30 మేజర్ న్యూస్ :

జిల్లాలో గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఎస్ పీ ఆధ్వర్యములో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అడిషనల్ ఎస్ పీ జి నాగేశ్వరరావు అన్నారు గురువారం ఎస్ కోట రూరల్ సర్కిల్ పరిధిలో 2022 నుంచి అన్ని పోలీస్ స్టేషన్స్ పరిధిలో పట్టుబడిన గంజాయిని ఎల్ కోట పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్ పీ అలాగే విజయనగరం డి ఎస్ పీ లు పరిశీలిలించి రురల్ సి ఐ ఆధ్వర్యములో తూకం వేయించారు ఈ సందర్భముగా పట్టుబడిన గంజాయి మొత్తాన్ని జిల్లాలో ఒకే రోజు అన్ని చోట్ల తగలబెట్టడము లేదా అధునాతన



పద్దతిలో నాశనం చేయిడము జరుగుతుంది అని వారు అన్నారు మత్తు పదార్దలకు యువత బానిస కాకూడదు అంటే ముందుగా వీటి రవాణాకు అడ్డుకట్ట వేయాలని అందుకే జిల్లా ఎస్ పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిఘాను పెంచారని అన్నారు డి ఎస్ పీ ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ విజయనగరం పరిధిలో అసాంగిక కార్యక్రమాలు జరుగకుండా దొంగతనాలు జరుగ కుండా ప్రత్యేక ద్రుష్టి పెడుతున్నామని పోలీసు సిబ్బందికి అధిక డ్యూటీ ల కారణంగా మాన్ పవర్ లేని చోట దొంగతనాలు జారుతున్నాయని వీటిని నిరోదించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు రురల్ సర్కిల్ పరిధిలోని ఎల్ కోట పోలీసులకు 186 కేజీ లు వేపాడ పోలీసులకు 3.6 కేజీ లు జామి పోలీసులకు 2 కేజీల్బు గంజాయి పట్టుబడింది అని దీని ప్రభుత్వ ధర కేజీ 5 వేలు కాగా అది ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి రవాణా చేసి అధిక రేట్లకు గిరిజన ప్రాంతాల నుంచి స్మగ్లర్లు అక్రమ రవాణా చేసి అమ్ముతూ యువతను మత్తుకు బానిసలుగా చేస్తున్నారని అన్నారు గంజాయిని అరికట్టడం లో ప్రజలు పోలీసులకు సహకరించాలి అని విజ్ఞప్తి చేసారు ఈ కార్యక్రమము లో సి ఐ ఎల్ అప్పలనాయుడు ఏ ఎస్ ఐ శ్రీనివాసరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## అహింసా మార్గమే మహాత్మా గాంధీ ఆశయం



సీతంపేట జనవరి 30మేజర్ న్యూస్

అహింసా మార్గం ద్వారానే మనకు స్వాతంత్ర్యం సిద్దించిన ఘనత మహాత్మా గాంధీ ద్వారా సాధ్యపడిందని హెచ్ ఎం. బి.వసంత లక్ష్మి అన్నారు. గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల తో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలికలకు గాంధీ జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమం లో హెచ్ డబ్ల్యూ ఓ పాలక అమల, పద్మశ్రీ, ముద్దు, అప్పన్న, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యముతోనే కు వ్యాధి నిర్మూలన సాధ్యం

### డిఎంహెచ్వో డా బాలమురళీకృష్ణ

శ్రీకాకుళం, జనవరి 30, మేజర్ న్యూస్:

ప్రజల భాగస్వామ్యముతోనే కు వ్యాధి నిర్మూలన సాధ్యం అని డిఎంహెచ్వో డా బాలమురళీకృష్ణ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి వర్ధంతి సందర్భంగా జనవరి 30 గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో "కుష్టు వ్యతిరేక దినం" ర్యాలీని డిఎంహెచ్వో డా బాలమురళీకృష్ణ జండా ప్రారంభించారు. ఫిబ్రవరి 13వ తేదీ వరకు 15 రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా వైద్య సిబ్బంది జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యముతోనే కు వ్యాధి నిర్మూలన సాధ్యమని అన్నారు.ఈ సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ ను చేశారు. డి ఎల్ ఓ డా శ్రీకాంత్ డిపిఎంఓ వాన సురేష్ కుమార్, డిఎన్ఎంఓ డా.ప్రవీణ్ డెమో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## మరెన్నో నేరాలను హరి కట్టవచ్చు

కురుపాం, జనవరి 30 మేజర్ న్యూస్ :

మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాలు కురుపాం మండల కేంద్రంలో ఎస్సై నారాయణరావు గురువారం వారపు సంతలో నేరాలు-ఘోరాలు జరగకుండా డ్రోన్ కెమెరాతో బీట్ నిర్వహించారు డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి పోలీస్ వ్యవస్థలో



మరెన్నో నేరాలను హరి కట్టవచ్చు అని ప్రతిరోజు ఇదే విధంగా డ్రోన్ ను ఉపయోగించి కొండల్లోనూ గట్టుల్లోనూ అడవుల్లోనూ తోటల్లోనూ జనసంతారంలేని ప్రదేశాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నేరాలు జరగకుండా నియంత్రించడానికి డ్రోన్ ఉపయోగపడుతుందని ఈరోజు నుంచి ప్రతి రోజు కూడా డ్రోన్ ద్వారా కురుపాం పరిసరాల్లో నిగా పెడతామని ఎస్ఐ నారాయణరావు వివరించారు.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బాడంగి, జనవరి 30,మేజర్ న్యూస్:



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పాడి రైతుకు ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో అన్ని గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసిందని తద్వారా పాడి ఉత్పత్తి పెరుగుతుందని ఈ శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం సతీష్ కుమార్ నాయుడు అన్నారు గురువారం ఆయన ఆధ్వర్యంలో మండలంలోనివీరసాగరం మరియు పింద్రంగివలస గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. పశు ఆరోగ్య శిబిరంలో అనారోగ్య పశువులకు చికిత్సలు, నట్టల నివారణ మందులు 284 పశువులకు మరియు 155 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు చేయడం జరిగింది. పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు చూడి తనిఖీలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు రైతులు జట్టు ఎఫ్ పి ఓ ఎల్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగల అరెస్ట్

టెక్కలి, జనవరి 30, మేజర్ న్యూస్:

ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన ముగ్గురుని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి ఏడు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. పోలీస్ స్టేషన్లో అదుపులోకి తీసుకున్న నిందితులను మీడియా ముందు హాజరపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టెక్కలి మండల పరిధిలోని డిసెంబర్ 26,27న రెండు ద్విచక్ర వాహనాలు, జనవరి 10,11, తేదీలలో 3 ద్విచక్ర వాహనాలు తో మొత్తం ఐదు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయని, డిసెంబర్ 5వ తేదీన రాయగడ జిల్లా మునిగూడా పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ద్విచక్ర వాహనం, మన్యం జిల్లా పార్వతీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు సుమారుగా ఏడు ద్విచక్ర వాహనాలు ఒరిస్సా కి సంబంధించిన ముఠా దొంగతనం చేయడం జరిగిందని తెలిపారు. ఒరిస్సాకి సంబంధించిన వ్యక్తులకు టెక్కలికి సంబంధించిన పడాల అఖిల్ అనే యువకుడు స్నేహ పరంగా సహాయం అందించడంతో 7 ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు తెలిపారు. టెక్కలి పరిధిలో అధిక మొత్తంలో బైక్ దొంగతనాలు జరగడంతో జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, డిఎస్పి మూర్తి ఆదేశాల మేరకు ఒక ప్రత్యేక క్రైమ్ టీమ్ ని ఏర్పాటు చేసి తరచూ తనిఖీలు నిర్వహించామని అన్నారు. ఈ తనిఖీలలో భాగంగా టెక్కలికి సంబంధించిన వ్యక్తి ద్వారా ఈ దొంగతనాలు జరుగుతున్నాయని విషయం తెలుసుకొని ముందస్తు సమాచారం మేరకు బుధవారం 4:00 గంటల సమయంలో మెలియాపుట్టి రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జ్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో మెలియాపుట్టి వైపు నుండి ద్విచక్ర వాహనాలపై వస్తున్నటువంటి ఐదుగురు వ్యక్తులను వాహనాలు గుర్తించినట్లు తెలిపారు. వాహనాలు నిలిపివేసి తనిఖీ చేస్తున్న తరుణంలో ఐదుగురు వ్యక్తులలో ఇద్దరు వ్యక్తులు గమనించి వాహనాలను అక్కడ వదిలేసి పారిపోయినట్లు తెలిపారు. మిగిలిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వదిలేసిన రెండు వాహనాలు తో పాటు దొంగత నాలకు గురైన మిగిలిన రెండు ద్విచక్ర వాహనాలు బజాజ్, యమహా ఆర్ 15, బజాజ్ పల్సర్, యమహా ఎంటి15, యమహా ఆర్ఎక్స్ 100, యమహా ఆర్ 15, యమహా మొత్తం7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొని, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ విజయ్ కుమార్ తెలిపారు.



ప్రస్తుతం అదుపులోకి తీసుకున్న వ్యక్తులలో ఒక వ్యక్తి మేజర్ వ్యక్తిని, ఇద్దరు వ్యక్తులు సిఐసిఎల్ (చైల్డ్ ఇన్ కాన్ఫ్లిక్ట్ విత్ లా) మైనర్లుగా గుర్తించామని వెల్లడించారు. మరో ఇద్దరు ఒరిస్సా కి సంబంధించిన వ్యక్తులు పరారయ్యారని త్వరలోనే ఆ ముద్దాయిలను కూడా పట్టుకుంటామని తెలిపారు. ఈ ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సిఐ అంబటి విజయ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ రాము, స్పెషల్ క్రైమ్ టీం, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాపూజీ బాట విశ్వశాంతికి స్ఫూర్తి

**• విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు • జాతీయ జెండా 105 అడుగుల ఎత్తులో ఆవిష్కరణ**

**• శాస్త్రోక్తంగా విశ్వశాంతి హెూమం ఘనంగా గాంధీ మందిరం 4వ వార్షికోత్సవ వేడుకలు**



శ్రీకాకుళం, జనవరి 30, మేజర్ న్యూస్: ప్రపంచానికి సత్యం, అహింస మార్గాలను అందించి పోరాట స్ఫూర్తికి ప్రతిరూపంగా నిలిచిన మహాత్మాగాంధీ చూపిన బాట విశ్వశాంతికి స్ఫూర్తిని అందిస్తుందని విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ బర్ల ప్రసాదరావు పేర్కొన్నారు. గాంధేయ మార్గం మానవజాతికి ఎప్పుడూ శాంతిని ప్రబోధిస్తూ సంకల్ప శక్తిని అందిస్తుందన్నారు. నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న గాంధీ మందిర భారత స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తల స్మృతివనం 4వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తలను ఒకేచోట కొలువుదీర్చి భావితరాలకు మహనీయుల త్యాగాలను తెలియజేసే ప్రయత్నం ఎంతో గొప్పదన్నారు. బాపూజీ బాటలో మానవజాతి శాంతి కాముకులుగా తీర్చిదిద్దేందుకు భావితరాలు దేశంపట్ల భక్తిని పెంచుకునేందుకు స్మృతివనం ఎంతో స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. వృత్తిపరంగా ఎన్నో ప్రాంతాలు తిరిగినప్పటికీ శ్రీకాకుళం జిల్లా నేల స్వాతంత్ర్య స్ఫూర్తిని అందిస్తూ మహనీయుల త్యాగాలను సజీవంగా ఉంచిన నిర్వాహక బృందం ప్రయత్నం, దాతల సహకారం అభినందనీయమన్నారు. తొలుత గాంధీ మందిరం ఆవరణలో 105 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**శాస్త్రోక్తంగా విశ్వశాంతి హెూమం**

విశ్వశాంతి కోరుతూ జిల్లాకు చెందిన పోలీసు, సీఆర్పీఎఫ్, ఆర్మీలో పనిచేసి అమరవీరులైన వారి అమరవీరుల స్థూపం గాంధీ మందిరంలో నెలకొల్పిన క్రమంలో అక్కడ శాస్త్రోక్తంగా విశ్వశాంతి హెూమాన్ని నిర్వాహక బృందం ఆధ్వర్యంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, సరోజ దంపతులు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావుతోపాటు గాంధీమందిర ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హెూమం పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవధాన పండితులు పైడి హరనాథరావు, నిష్టల నర్సింహమూర్తి, స్వాతంత్ర్య సమరయోధుల కీర్తిని ఆలపించారు. అనంతరం గాంధీ మందిర కమిటీ బృందం విజిలెన్స్ ఎస్పీ ప్రసాదరావును, విశ్వశాంతి హెూమకర్తలు కొంక్యాన వేణుగోపాల్ దంపతులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావును ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక ప్రతినిధులు సురంగి మోహనరావు, ఎం.ప్రసాదరావు, జామి భీమశంకర్, బలివాడ మల్లేశ్వరరావు, నిక్కు అప్పన్న, వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీధర్, బరాటం లక్ష్మణరావు, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, పొన్నాడ రవికుమార్, బాడాన దేవభూషణ్, నటుకుల మోహన్, కొమ్ము రమణమూర్తి, నక్క శంకరరావు, గుత్తు చిన్నారావు, పెంకి చైతన్యకుమార్, మహిబుల్లాఖాన్, మెట్ట అనంతంభట్లు, పందిరి అప్పారావు, బుడుమూరు సూర్యారావు, మాజీ సైనికుల సంక్షేమాధి కారి ఈశ్వరరావు, తమ్మినేని ఉషారాణి, బెందాళం వరలక్ష్మి, పద్మావతి, పాండ్రంకి మురళీకృష్ణ, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నివారణపై అవగాహనా కార్యక్రమాలు డాక్టర్ అనిల్



లక్కవరపుకోట, జనవరి 30, మేజర్ న్యూస్: మండలములో కుష్టివ్యాది నివారణ పక్షోత్సవాలు స్పర్శ లో భాగంగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు గ్రామాలలో ఆవగాహానా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పీ ఎచ్ సి వైద్యులు డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు శుక్రవారం పీ ఎచ్ సి లో స్పర్శ కార్యక్రమం ను ప్రారంభించి గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు కుష్ఠ వ్యాధి నిర్మూలనకు సంబందించిన ప్రతిజ్ఞ చేసారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు స్పర్శలేని మచ్చ కుష్టువ్యాధి కావొచ్చని ఈ వ్యాధి లక్షణాలు ప్రతి ఒక్కరు తెలుసుకుంటే అనుకొకుండా ఈ వ్యాధి సోకితే ముందుగా తెలుసుకుని పూర్తిగా నయం చేసుకోవచ్చున్నారు ప్రభుత్వమే ఉచిత మందులు పంపినీ చేస్తుంది అన్నారు ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతగా సేవలందించండి

**- మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్**



నరసన్నపేట జనవరి 30 మేజర్ న్యూస్: వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాధ్యతలతో నియోజకవర్గం లో సేవలందించటానికి పదువులు పొందిన ప్రతి నాయకుడు కృషి చేయాలని, పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ కోరారు. గురువారం నరసన్నపేట వైయస్సార్సీపి కార్యాలయం లో వైస్సార్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులుకు సన్మానించారు. పార్టీ మేధావుల సంఘం అధ్యక్షులు గా సదాశివుని క్రిష్ణ ను నియమించి నందుకు ఆయన్ను సన్మానించారు. నియోజకవర్గ యూత్ కమిటీ అధ్యక్షులుగా నియమింపబడిన దండి జయప్రకాష్ ను కృష్ణదాస్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ లు ఆరంగి మురళి, ఎమ్. బైరాగినాయుడు, నాయకులు కరిమి రాజేశ్వరరావు, చింతు రామారావు, కోరాడ చంద్ర భూషణ గుప్త, రాజపు అప్పన్న, బురల్లి శంకర్ ఇతర నాయకులు అనేకమంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక

## జనవరి 29 నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు... జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, జనవరి 30, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు జరగనుందని, దీనికి సంబంధించిన అన్ని రకాల ప్రక్రియలను జిల్లా అధికార యంత్రాంగం మొదలు పెట్టిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం జనవరి 29వ తేదీ నుంచే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని అన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 24 గంటల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో రాజకీయపరమైన పోస్టర్లు, ఫోటోలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

**ఫిబ్రవరి 03 నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం వెలువరించిన షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 03వ తేదీన నోటిఫికేషన్ జారీ అవుతుందని, ఆ రోజు నుంచి అన్ని ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11.00 నుంచి సాయంత్రం 03.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారని కలెక్టర్ అన్నారు. 10వ తేదీ సాయంత్రం 03.00 గంటలతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని, 11న పరిశీలన, 13న ఉపసంహరణ ప్రక్రియ జరుగుతుందని పేర్కొన్నారు. 27వ తేదీ ఉయం 08.00 నుంచి సాయంత్రం 04.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. మార్చి 03వ తేదీన కౌంటింగ్ ప్రారంభమవుతుందని, 08వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని కలెక్టర్ వివరించారు. జనరల్ అభ్యర్థులు రూ.10,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5,000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఫారం-26 ద్వారా అఫడవిట్ సమర్పించాలన్నారు. సాధారణ ఎన్నికల మాదిరిగానే ఇప్పుడు కూడా అన్ని రకాల నిబంధనలు అభ్యర్థులకు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

**ఓటర్లు 4829... పోలింగ్ కేంద్రాలు 31:**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లా పరిధిలో 4829 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 3275, కాగా మహిళా ఓటర్లు 1554 మంది ఉన్నారని పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు నామినేషన్ ప్రక్రియ ముగియడానికి పది రోజుల ముందు వరకు అనగా జనవరి 31వ తేదీ సాయంత్రం 03.00 గంటల వరకు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు సమకూరుస్తున్నామని కలెక్టర్ చెప్పారు.

**ప్రవర్తనా నియమావళి అమలు పర్యవేక్షణకు 30 బృందాలు :**

జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్ట అమలుకు చర్యలు తీసుకున్నామని, దానిలో భాగంగా ఎంపీడీవో, వీడియో గ్రాఫర్ తో కూడిన 30 ఎంసీసీ బృందాలను మండలానికి ఒకటి చొప్పున నియమించామని కలెక్టర్ చెప్పారు. అలాగే మండలానికి ఒకటి చొప్పున తహసిల్దార్, ఎస్ఐ, వీడియో గ్రాఫర్ తో 30 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

**ముఖ్యమైన తేదీలు :**

- నోటిఫికేషన్ల జారీ - 03 ఫిబ్రవరి, 2025
- నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ 10 ఫిబ్రవరి
- నామినేషన్ల పరిశీలన - 11 ఫిబ్రవరి
- అభ్యర్థుల ఉపసంహరణకు చివరి తేదీ ఎ13 ఫిబ్రవరి
- పోలింగ్ తేదీ - 27 ఫిబ్రవరి
- పోలింగ్ వేళలు - ఉదయం 08:00 నుండి సాయంత్రం 04:00 వరకు
- ఓట్ల లెక్కింపు - 03 మార్చి, 2025
- ఎన్నికలు ప్రక్రియ పూర్తి - 08 మార్చి, 2025

## కుష్టి వ్యాధి నిర్మూలన లక్ష్యం

రామభద్రపురం, జనవరి 30, మేజర్ న్యూస్: కుష్టి వ్యాధి నిర్మలకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని స్టేట్ పిపిఎం కోఆర్డినేటర్ అరుణ్ కుమార్ తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కుష్టి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు సంవత్సరాలు వయసు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్ష చేసి స్కానింగ్ చేస్తామన్నారు వ్యాధి నిర్ధారణ ఉన్నట్లు అయితే వెంటనే చికిత్సలు ప్రారంభిస్తామన్నారు వ్యాధి నిర్మూలకు అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రత్నం తాసిల్దార్ ఆకుల సులోసినరాణి ఇ ఓపిఆర్ది వెంకటరమణ వెలుగు సీసీలు బాలకృష్ణ హరి సింగరాజు ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయని

# అసమర్ధ కూటమి ప్రభుత్వం

**• ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం, అధికారం వచ్చిన తర్వాత మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య**

**• మాజీ ఎమ్మెల్యే శంభంగి**

బొబ్బిలి జనవరి 30: మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లో పూర్తిగా విఫలం అయ్యిందని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన పార్టీ కార్యాలయంలో గురువారం పత్రిక సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం అధికారం వచ్చిన తరువాత మోసం చేయడం పరిపాటి అయిపోయింది అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలల్లో సుమారు ఒక లక్షా 90 వేలు రూపాయలు అప్పు చేసిందని, అయినప్పటికీ ఫించన్లు తప్ప ఏ ఒక్క సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. అప్పు చేసిన డబ్బు ఏమైందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి అందించిన పథకాలు తో పాటు మరో ఆరు గ్యారంటీ లు ఇస్తామని చెప్పి ఆర్ధిక భారం వలన సంక్షేమ పథకాలు ఇవ్వలేం అని చెప్పడం ప్రజల ను మోసం చేయడం కాదా అని శంభంగి ముఖ్యమంత్రి చంద్రబాబు ను ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 20 లక్షల ఉద్యోగాలు, ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది కి 15 వేలు అమ్మ ఒడి, 18 ఏళ్ళు నిండిన మహిళలు కు నెలకు 1500, నిరుద్యోగులకు నెలకు 1500, మహిళలు కు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు, 50 ఏళ్ళు నిండిన వారికి పింఛన్లు హామీలు తుంగలో తొక్కారని శంభంగి విమర్శించారు. మెగా డిఎస్సీ కూడా ఇప్పట్లో నిర్వహించే పరిస్థితి లేదు అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పు చేసి పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. మరి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అప్పు ఎవరికి ఇచ్చారో తెలపాలని కోరారు. మెడికల్ కళాశాల లు వద్దన్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని శంభంగి ఎద్దేవా చేశారు. భూముల రీ సర్వే పై ఎన్నికల ముందు ప్రజలు ను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు అదే పద్దతి లో సర్వే చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ శంభంగి వేణుగోపాల్ నాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, బాడంగి జెడ్పీటీసీ పెద్దింటి రామారావు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దామోదర్, రామభద్రపురం మండలం నాయకులు రాయలు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలకు

# విశేష స్పందన

**354 పశువులకు వైద్య సహాయం**



తెర్లాం జనవరి 30( మేజర్ న్యూస్): ఇటీవల వారం రోజులు నుంచి చేపట్టిన పశు వైద్య శిబిరాల కు విశేష స్పందన లభించింది. గురువారం వి. చిన్నయ్య పేట అరసబలగ గ్రామాల్లో పశువులకు గొర్రెలకు చికిత్స లు అందించారు. మండల పశు వైద్య అధికారి. డాక్టర్ జె.నరేంద్ర ఈ. అరుణ అధ్వర్యంలో జరిగిన వైద్య పరీక్షలు కు 83 పశువులకు సాధారణ చికిత్సలు 37 పాడి ఆవులకు గర్భకోస వ్యాధులకు పరీక్షలు 83 గొర్రెలకు నట్టల నివారణ మందులు కోళ్లకు టీకాలు సారు. ఈ వైద్య సహాయం లో161 మంది పాడి రైతులు వినియోగించుకున్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు ఎం.పి.టి.సి.లు హాజరు కాగా పశువైద్య సిబ్బంది పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్‌లో పందుల స్వైరవిహారం..

నరసన్నపేట జనవరి 30 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణం గాంధీనగర్ నాలుగు వీధుల్లో గత కొంతకాలముగా పందులు స్వైర విహారం చేస్తున్నాయి. జనవాసాలలో విచ్చల విడిగా



తిరుగుతూ, పిల్లలను పెద్దలను భయభ్రాంతులకు గురి చేస్తూ వీరవిహారం చేస్తున్నాయి. వీటితో అనేక వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. వీధి చివర ఉన్న చెరువులో ఇందిరా నగర్, గాంధీనగర్ 4 వీధుల నుండి నుండి వచ్చే మురుగు కాలువ నీరు చేరడంతో మురికి కూపంలా మారిన ఈ ప్రాంతంలో పందులు స్థిర నివాసాన్ని ఏర్పరచుకున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల దుర్గంధం వ్యాపిస్తూ దోమల బెడద అధికమైంది. దానికి తోడు పందుల సంచారంతో స్థానిక వీధివాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని స్థానిక గాంధీనగర్ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రతిభకు నగదు పురస్కారం

ఆమదాలవలస, జనవరి 30, మేజర్ న్యూస్ ఆమదాలవలస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతున్న విద్యార్థి తాన్ని పూర్ణకు నగదు పురస్కారం వరించింది. కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి పూర్ణ ను ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమంలో 2500 రూపాయల నగదు బహుమతి జ్ఞాపికను అందుకున్నది. ఈ విద్యార్థి ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో 434 మార్కులను సాధించినందుకు ఈ బహుమతిని సొంతం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బి. శ్యామ్ సుందర్ తెలిపారు.



## కిడ్నీ రోగుల పట్ల

# డిఎం అండ్ హెచ్ ఓ సందర్శన



సారవకోట, జనవరి 30, మేజర్ న్యూస్: మండలంలో పెద్దలంబ గ్రామంలో 20 మంది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగుల వద్దకు గురువారం డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ టి బాలమురళీకృష్ణ వచ్చి వ్యాధి పట్ల మందులు వాడకం పట్ల అవగాహన కల్పించారు బీపీ షుగర్ వ్యాధులు నియంత్రించకుంటే ఇలాంటి వ్యాధులు రావచ్చునని నొప్పులకు సంబంధించిన మందులు అధికంగా వాడడం వలన ఇలాంటి వ్యాధులు వచ్చునని తెలియజేశారు గ్రామాల్లో ఆర్ఎంపి పి.ఎం.పి సంచి డాక్టర్లు వైద్యం పొందరాద నీ తెలియజేశారు రోగులు శ్రీకాకుళం నెలనెలాగో వెళ్లి మందులు తెచ్చుకోవడం ఇబ్బందికరమ వుతుందని తెలియజేయగా స్థానిక పీహెచ్ సి కేంద్రాలకు అందుబాటులో ఉండే వధంగా పంపిణీ చేయిస్తానని హామీ ఇచ్చారు బొంతు సారవకోట పిహెచ్ సి లను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు డెలివరీ కేసులు పై ఆశ వర్కర్ల సేవలను వినియోగించుకోవాలన్నారు ఈయనతో పాటు జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పి మోహిని రత్నకుమారి పిఓడి టి రవి ప్రసాదు బొంతు సార్వకోట పీహెచ్ వైద్యులు సుస్మిత సుధారాణి దేవిక మరియు వైద్య సిబ్బంది సూపర్వైజర్ బెన్ని బాబు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

సారవకోట , జనవరి 30, మేజర్ న్యూస్: పెద్దలంబ గ్రామంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు అధిక మొత్తంలో కావడంతో ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ స్థానిక బొంతు పిహెచ్సి వైద్యులు తో వైద్య శిబిరం గురువారం ఏర్పాటు చేసి రోగులకు వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు వైద్యులు సుస్మిత సుధారాణి పాల్గొన్నారు వీళ్ళతో పంచాయతీ విస్తరణ అధికారి ప్రభాకర్ రావు స్థానిక పంచాయతీ కార్యదర్శి గౌరీ శంకర్ సర్పంచ్ షణ్ముఖరావు పాల్గొన్నారు.



# చంద్రబాబు పాలనపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే



**అరకులోయ, జనవరి 30, మేజర్ న్యూస్:** బూటకపు హామీలు,మోసపు మాటలతో గద్దెనెక్కిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనపై అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం విరుచుకుపడ్డారు.స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి,ఎన్నికల హామీలు కనికట్టు చేసి,మాయమర్మంతో చంద్రబాబు మోసం చేస్తున్నారని విమర్శించారు.చంద్రబాబు నాయుడు గద్దెనక్కి 9 మాసాలు అయినప్పటికీ ఇంతవరకు ఎన్నికల హామీలను అమలు చేయలేదని ఆయన చెప్పారు.ఈ తొమ్మిది నెలల్లో కోట్లాది రూపాయలు అప్పు తెచ్చుకున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ఎటువంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆయన విమర్శించారు.కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న ఆశలపై కూటమి నేతలు నీళ్లు చల్లారన్నారు.గత ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వినూత్న పథకాలు అమలు చేస్తే అప్పటి ప్రతిపక్ష టిడిపి అనవసరంగా రాద్ధాంతం చేసిందని,అయితే ఆ పార్టీ అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినా ప్రజల కోసం చేసిందేమిటని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీలో ప్రభుత్వ,ఆదివాసుల పట్టా భూములు అన్యాక్రాంత మవుతున్నప్పటికీ రెవెన్యూశాఖ చోద్యం చూస్తోందని ఆయన విమర్శించారు. భూములకు రక్షణ కల్పించాల్సిన రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులతో కుమ్మకవుతుండడం సిగ్గుచేటని, రెవెన్యూ ఉద్యోగులపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు రానున్న కాలంలో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు,చట్టాలపై బాధ్యత గల రాష్ట్ర శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆయన చెప్పారు.అసెంబ్లీ స్పీకర్ వ్యాఖ్యలు 1/70 చట్టానికి తూట్లు పొడిచేలా ఉన్నాయని,గిరిజన చట్టాలు హక్కులను హరించేలా కూటమి ప్రభుత్వ నేతలు వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.గిరిజన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే1/70 చట్టాన్ని సవరించాలని ప్రకటించడం తగదన్నారు.గిరిజన ప్రాంతంలో 1/70 సవరణతోనే పెట్టుబడులు వస్తాయని హేళనగా మాట్లాడడం సరి కాదని,ఆ వ్యాఖ్యలను స్పీకర్ తక్షణమే వెనక్కి తీసుకోవాలని రేగం. మత్స్యలింగం డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో మండల జెడ్పిటిసి శెట్టి.రోషిణి, అనంతగిరి ఎంపీపీ శెట్టి.నీలవేణి,స్థానిక వైస్ ఎంపీపీ రామన్న,అరకులోయ ఎంపీటీసీ దురియా. ఆనంద్ కుమార్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మిడి. అశోక్, రామ్మూర్తి,కొర్రగాసి,లక్ష్మణరావు, కొండలరావు,పాంగి చిన్నారావు,పల్టసింగ్.విజయ్ కుమార్,రాజా రమేష్,రాజ్ కుమార్,ముఖీ. సాంబ,లలితా దేవి,శత్రుగున్, బుటికి,పెట్టెలి. సుస్మిత, పూర్ణచందర్, త్రినాథ్,బుజ్జి, కొండలరావు, పెట్టెలి.సుక్ర పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలు చిరస్మరణీయం

### -మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి

**ఆమదాలవలస, జనవరి 30, మేజర్ న్యూస్** మహాత్మా గాంధీ ఆశయాలు చిరస్మరణీయమని, గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆమదాలవలస పట్టణంలోని వన్ వే జంక్షన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మ గాంధీ స్ఫూర్తి ఆశయాల వల్లనే నాడు మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలకు అనుగుణంగా సాగాలని ఆకాంక్షించారు. శాంతి అహింస ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్రం అందించిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు.అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు వన్ వే జంక్షన్ వద్ద నున్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ



కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని నారాయణరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బస్వా షణ్ముఖ రావు, సనపల రాజులు, బొత్స రమణ, లఖినేని సాయిరాం, అప్పారావు, దాలయ్య గురుగుబెల్లి కృష్ణమూర్తి పప్పల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ ప్రజలకు వెన్నుపోటు

# గ్యారెంటీ అంటూ పాములకు శ్రీవాణి



**కురుపాం, జనవరి 30, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి క్యాంప్ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ డబ్బులు ఫిక్స్ అంటూ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి గెలిచినాక ప్రజలను మోసగించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన పుష్ప శ్రీవాణి అదేవిధంగా ఎన్నోసార్లు చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని శ్రీలంకగా జగన్ మార్చేసారని 14 లక్షల కోట్లు అప్పు చేశారని అప్పుడు చంద్రబాబు నాయుడు అన్నారు ఇప్పుడేమో సూపర్ సిక్స్ అని పథకాలు ఇస్తామని జగన్మోహన్ రెడ్డి కన్నా ఎక్కువ సుమారు 237 పథకాలు ఇస్తానని మేనిఫెస్టోలో పెట్టి కూటమి నాయకులు అందరూ కూడా చెప్పి ఎలక్షన్లోకి వెళ్లి ప్రజలందరికీ అత్యంత డబ్బులు ఇస్తామని సూపర్ సిక్స్ ప్రజలకు డబ్బులు ఫిక్స్ అనే నినాదం తోటి ప్రజల ముందుకు వెళ్లడం జరిగింది బాబు షూటి భవిష్యత్ గ్యారంటీ అనే మాటతో వెళ్లి ఈరోజు బాబు షూరిటీ ప్రజలకు వెన్నుపోటు గ్యారెంటీ అన్నట్టుగా ఈరోజు ప్రభుత్వం తీరు అలా ఉందని ఎప్పటిలాగే ఎలక్షన్ ముందు ఇచ్చే హామీలు గెలిచినాక పక్కనపెట్టి వాటిని తుంగలో తొక్కి ప్రజలకు ఇచ్చిన హామీలతో పనిలేదు అని చెప్పే ఐదేళ్లు నడిపించేసి ఐదేళ్లు చివర మళ్ళీ ఎలక్షన్ కు ముందు తయదాలు ఇచ్చి ఏ విధంగా ఈ 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం వెళ్ళిందో అదేవిధంగా ఈరోజుకి కూడా చేస్తున్నారని ఆయనలో ఎటువంటి మార్పు రాలేదని ఇచ్చిన హామీలు పక్కనపెట్టి ప్రజలను మోసగిస్తూ పాలన చేస్తున్నారని అదేవిధంగా వైసిపి మన్యం జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వస్తే రాష్ట్రం బాగుపడుతుందని సూపర్ సెక్స్ అమలు చేస్తామని ఉత్తర అమలు చేస్తామని రాష్ట్రంలోనే సంపద సృష్టించి అప్పులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దం అని చెప్పి ప్రభుత్వం వచ్చిన ఆరు లక్షల కోట్ల అప్పులు చేసి కనీసం ఒక్క పథకం కూడా అమలు చేసినటువంటి పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో నెలకొందని ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నావ్ జగన్ అనే పవన్ కళ్యాణ్ ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నావ్ అని ప్రజలు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా మీ బుద్ధులు మార్చుకొని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఉచిత బస్సులను పెట్టాలని లేదంటే వైఎస్ఆర్ పార్టీ ఎంతవరకైనా పోరాడుతుందని మాజీ ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి పరీక్షిత్ రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ మీడియా సమావేశంలో వైఎస్ఆర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన జగన్

### -ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస, జనవరి 30, మేజర్ న్యూస్** రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మార్చేశారని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 10 లక్షల కోట్ల అప్పు చేశారని, ఆ అప్పుకు ఏడాదికి 71 వేల కోట్ల రూపాయలు అసలు 140,000 కోట్ల రూపాయల వడ్డీ చెల్లింపుల భారంతో ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడు నెలల కాలంలో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి జగన్ ప్రభుత్వం పెట్టిన 22 వేల కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఏడాదికి 71 వేల కోట్ల రూపాయలు అసలు, వడ్డీ చెల్లించాల్సిన పరిస్థితి వలన కూటమి ప్రభుత్వానికి గుదిబండగా మారిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి విలాసాలు, జల్సాలకు 19,871.35 కోట్ల రూపాయలను దుబారా చేశారని సెంటు ఇళ్ల పట్టాల పేరుతో 7000 కోట్లు, రేషన్ బియ్యం పేరట 7వేల కోట్లు, సచివాలయాలకు వైసీపీ రంగులు వేసేందుకు 3000 కోట్లు,తాడేపల్లి ప్యాలెస్ వద్ద 986 మంది సెక్యూరిటీ ఖర్చు 1000 కోట్లు, సర్వే రాళ్ల మీద జగన్ ఫోటోలు కు 700 కోట్లు, రుషికొండపై భవన నిర్మాణం పేరిట 600 కోట్లు, పత్రికల్లో ప్రకటనల పేరిట సాక్షి పత్రికకు 500 కోట్లు ఇలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి కుటుంబం అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐదేళ్ల కాలంలో లిక్కర్, ఇసుక, అసైన్డ్ భూములు, బీచ్ శాండ్, గంజాయి డ్రగ్స్ ఇలా పలు మార్గాలలో 8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేశారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అనాలోచితం నిర్ణయాలు లూటీ అప్పుల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది అని నేడు ఆ శాపాలు చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారి ప్రజల పాలిట శాపంగా తయారయ్యిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## మహాత్మునికి అశ్రునివాళి



**సారవకోట, జనవరి 30, మేజర్ న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా గురువారం పాతపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద అశ్రునివాళి కార్యక్రమం రామరాజు చారిటబుల్ ట్రస్ట్ పాతపట్నం వ్యవస్థాపకులు పారసిల్లి రామరాజు విశ్రాంత ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం భారతదేశానికి స్వాతంత్రం ఎలా వచ్చింది తెచ్చారు జరిగిన సంఘటనలు గురించి వివరించారు స్థానిక హెచ్ఎం వైకుంఠరావు మాట్లాడుతూ గాంధీజీ ఎప్పుడు ఎలా ఎవరి చేత చంపబడ్డారో విషయాలపై వివరించారు ఈ కార్యక్రమంలోచారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేశారు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేశారు.

## కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడ్డ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**పాతపట్నం, మేజర్ న్యూస్, జనవరి 30:** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో వైసీపీ మాజీ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆమె విమర్శించారు. సంపద సృష్టిస్తే తప్ప సంక్షేమ పథకాలు అందించడం సాధ్యపడదని స్వయంగా ముఖ్యమంత్రే చెప్పడం హాస్యస్పదమన్నారు. ముందు ప్రజలకు ఎలా హామీ ఇచ్చారని, అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి ప్రజలకు మాయమాటలతో మోసం చేస్తున్నారని ఆమె విరుచుకుపడ్డారు. ఈ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు,ఎంపీలు ప్రజల వద్ద సొమ్మును దోచుకుంటున్నారే తప్ప ఎవరికీ న్యాయం చేయడం లేదని ఆమె అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలే కాకుండా ఇంకా చాలా చేశారని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేపడితే చర్యలు తీసుకుంటాం

### ఎక్సైజ్ ఎస్ ఎఫ్ టి టీం ఎస్ఐ రాజ్యలక్ష్మి



**విజయనగరం, జనవరి 30, మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీలో పరిధిలో గల మూడు బార్లలో ఎక్సైజ్ ఎస్ ఎఫ్ టి టీం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్యలక్ష్మి సిబ్బంది, విజయనగరం సబ్ ఇన్స్పెక్టర్ గంగాధర్ బొబ్బిలి లోని తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బార్ రూల్స్ ప్రకారం వ్యాపారం నిర్వహించాలని తెలిపారు. బార్ యజమానులు ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ చిన్నం నాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ సేవా సమితి ఆధ్వర్యంలో

# మహాత్మగాంధీ 77 వర్ధంతి



**కోటబొమ్మాళి, జనవరి 30, మేజర్ న్యూస్:** మహాత్మగాంధీ 77 వర్ధంతి సందర్భంగా గురువారం కోటబొమ్మాళి మెయిన్‌రోడ్డులో గాంధీ సేవా సమితి ప్రతినిధులు నౌగాపు నాగరాజు, సుసరాపు చంద్రశేఖర్‌శర్మలు ఆధ్వర్యంలో మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింసా అనే అయుధాలతో ప్రపంచానికి కొత్తదారి చూపిన మహాత్ముడని ఆయన మార్గంలో మనమంతా ప్రయనించాలని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర ఎంతో గొప్పదని, ఆయన త్యాగం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. నాడు భారత స్వాతంత్ర ఉద్యమంలో అమరవీరుల త్యాగాలు వల్ల మనం స్వాతంత్ర ఫలాలు అనుభవిస్తున్నామని, అందుకు మనమంతా ఆ మహనీయుల త్యాగాలను మరువకుండా భావితరాలకు తెలియజేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సకల భక్తుల త్రినాధ్, తలగాపు వెంకటరమణ, ఖాదీ బాండర్ మేనేజర్ కవిటి నాగేశ్వరరావు, సుసరాపు సూరిబాబు, సుసరాపు క్రిష్ణబాబు, శిరసాన శ్రీనివాస్‌యాదవ్, జామి శేఖర్, కూన భాస్కర్, నౌపడ కామేశ్వరరావు, సకలాభక్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి



**పాతపట్నం మేజర్ న్యూస్, జనవరి 30:** జాతిపిత మహాత్మా గాంధీ 77వవర్ధంతి కార్యక్రమం పాతపట్నంలో, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది.మొదటగా గాంధీ గారికి ఎంతో ఇష్టమైన జాతీయ నూలు పోగులు గాంధీ విగ్రహానికి వేసి ఘనంగా నివాళులర్పించడమైనది.ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీ .సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలు, ఉప్పు సత్యాగ్రహము ,క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన చివరి ఘట్టాలు అని అన్నారు . పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వైకుంఠరావు మాట్లాడుతూ 1948 జనవరి 30వ తారీఖు సాయంత్రం 5 గంటల 17 నిమిషాలకు ఢిల్లీలో బిర్లా నివాసం వద్ద నాథూరామ్ గాడ్సే కాల్చి చంపడంతో నేలకొరుగుతూ గాంధీ -హే రామ్- అన్నారని చెబుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా సత్యసాయి జాయింట్ సేవాదళ్ కోఆర్డినేటర్ కె.వి. రమణమూర్తి , పాతపట్నం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఎన్. శ్రీనివాసరావు, బి. సత్యనారాయణ, పి. చిన్నారావు, ఎస్. తిరుపతిరావు , ఎస్. అనంతకృష్ణ ,పి .రాంబాబు, వై. కిరణ్ కుమార్, బి .సునీల్ , సత్య సాయి సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆంధ్ర పత్రిక విలేకరి పై జరిగిన హత్యాయత్నంపై

# దర్యాప్తు వేగవంతం చేయండి

**పాతపట్నం మేజర్ న్యూస్: జనవరి 30:** పాతపట్నం మండల కేంద్రంలో ఇటీవల ఆంధ్రపత్రిక విలేకరిపై జరిగిన హత్యాయత్నం ఎంతో ఒక్కసారి పాతపట్నం ప్రజలు ఉలిక్కిపడ్డారు ఈ సంఘటన పై స్థానిక పోలీసు స్టేషన్ లో గురువారం సాయంత్రం సిఐ వి.రామారావు ను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు కలిసి కేసు దర్యాప్తును వేగవంతము చేసి దోషులను కఠినంగా శిక్షించాలని వినతిపత్రం అందించారు.



## ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

కోటబొమ్మాళి, జనవరి 30, మేజర్ న్యూస్:
మండలం చిన్నహరిశ్చంద్రపురం గ్రామంలో గల శ్రీ పంచధామక్షేత్రంతో జరుగుతున్న లక్ష శివలింగాల ప్రతిష్టతో పాటు పలు దేవతామూర్థుల విగ్రహాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని దాతలు ముందుకు వచ్చి



ఇటుక, ఇసుక, సిమెంట్, స్టీల్ వస్తూరూపంలో తమవంతు సహాయసహకారాలు అందించాలని ఆలయ వ్యవస్థాపకులు ఉప్పాడ కనకరాజు అన్నారు. ఆయన గురువారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ ఆలయం ప్రతిష్టి చేసినప్పటి నుంచి ప్రతి యేటా మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించటంతో పాటు శివలింగాలు ప్రతిష్ట, దేవతామూర్తుల విగ్రహాలు ఏర్పాటు చేయటం జరుగుతుందని అందులో భాగంగా ఈ యేడాది కూడా శివలింగాలు ప్రతిష్టకు, దేవతామూర్థుల విగ్రహాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు.
పోటో: 2. చిన్న హరిశ్చంద్రపురంలో గల శ్రీ పంచధామక్షేత్రం

## పేరుకు వంద రోజులు ఉపాధి

### - పనికల్పనలో మాత్రం 60 రోజులే..

కోటబొమ్మాళి, జనవరి 30, మేజర్ న్యూస్:
ప్రతి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చి దీని ద్వారా ప్రతీ కుటుంబానికి



100 రోజులు పనులు కల్పించాలని నిర్ణయించింది. అయితే కోటబొమ్మాళి మండలంలో ఏ పంచాయతీలోను ఏ ఒక్క కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించిన ధాఖలాలు లేవు. దీనిపై వేతనదారులు సంబందిత ఫీల్ట్ అసిస్టెంట్లుకు అడుగగా ఈ చెరువుకు డబ్బులులేవు.. ఆ చెరువులో నీరు ఎక్కువగా ఉంది అంటు తదితర సమస్యలు చెప్పి సంవత్సరానికి 7వారాలు పనులు కల్పించి, ఇక కొత్తపనులు వచ్చే వరకు మన గ్రామంలో ఉపాధి పనులు వేయమని చెప్పడంతో వేతనదారులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ఇంటికి ఒక్కరు ఉపాధి పనికి వెళ్ళితే వారికి సంవత్సరానికి 40 రోజులకు మించి పనులు కల్పించిన దాఖలు లేవని పలువురు వాపోతున్నారు. ఉపాధిహామీ అధికారులు మాత్రం గ్రామంలో సమావేశాలు నిర్వహించనప్పుడు ప్రతి కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించటం జరుగుతుందని వేతన దారులు వినియోగించుకోవాలని పదేపదే బాకాలు కొట్టడం తప్ప అచరణలో మాత్రం శూన్యమని చెప్పకతప్పదు. ఇప్పటికైన పీడీ దీనిపై స్పందించి ప్రతి కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించాలని వేతన దారులు కోరుతున్నారు.

## యుటిఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

### - యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి గొండు నారాయణ రావు



కోటబొమ్మాళి, జనవరి 30, మేజర్ న్యూస్:
త్వరలో జరుగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో యుటీఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీని మనమంత కలిసి గెలిపించుకుందామని యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి గొండు నారాయణరావు అన్నారు. గురువారం ఆయన యుటీఎఫ్ బృందంతో కలిసి మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, జిజేసీ , కెజీబీవి పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడడానికి , ఉపాధ్యాయ ఉద్యమాలకు అండగా నిలబడడానికి యుటీఎఫ్ బలపరిచిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ అబ్యార్థిగా కోరెడ్ల విజయగౌరి పోటీ చేస్తున్నారని, అమెకు మనందరి ప్రతినిధిగా శాసనమండలికి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ మండల నాయకులు బోడల ఆనందరావు, పంగ సింహాచలం, మెండ గోవిందరావు, నాళ్ళ హరిహరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు తనిఖీ చేసిన తహశీల్దార్

తెర్లాం జనవరి 30( మేజర్ న్యూస్) :
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కు సంభందించి గురువారం సాయంత్రం పోలింగ్ కేంద్రాల ను తహశీల్దార్ జి. హేమంత్ కుమార్ స్థానిక ఎస్ ఐ సాగర్ బాబు సంయుక్తంగా సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హేమంత్ కుమార్ వాటి స్థితి గతులపైన ఆరాతీశారు. అలాగే వాటి పైన ఎస్. ఐ సాగర్ బాబు తో చర్చించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో భాగంగా వారు సమాలోచన జరిపారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎం. ఈ.వో. జె. త్రినాథ రావు తదితరులు ఉన్నారు.



## రాష్టాన్ని 10లక్షల కోట్ల అప్పుల ఊబిలో

# నెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే...

### -ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

నరసన్నపేట జనవరి 30 మేజర్ న్యూస్ :
శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి అధ్యక్షతన నరసన్నపేట పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైస్సార్సీపీ ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి తన సొంత కుటుంబ విలాసలుకోసం, కమిషన్ల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చారని, మళ్ళీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్ని అప్పుల నుండి గట్టెకించి, స్వర్ణంధ్రప్రదేశ్ గా మార్చే శక్తి కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అని అన్నారు.జగన్ మోహన్ రెడ్డి గత 5సంవత్సరాలో రూ. 10 లక్షల కోట్లు అప్పుచేశి ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారంతో లక్షా 40 వేల కోట్లు భారం రాష్ట్రం నెత్తిన రుద్ది, ఆర్థిక వ్యవస్థ దివాళా తీయించిన గత ప్రభుత్వం. 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందిఅని అప్పులు కూడ పుట్టని స్థితి ఏర్పడిందని అన్నారు. ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారింది. గత తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారు.జగన్ విలాసాలు, జల్సాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ.19,871.35 కోట్లుజగన్ రెడ్డి కుటుంబ లూటీ రూ.8 లక్షల కోట్లు..అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్నికొల్లగొట్టారు.భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ కు అనుమతులు.. ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారు.ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టాడుని, టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారని అన్నారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి



అక్రమాలకు పాల్పడ్డాడు. పై కారణాలన్నింటివల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసింది. ఇది నేటి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా తయారైంది. ప్రజలపాలిట శాపంగా మారిందని రమణమూర్తి అన్నారు. ఆంధ్రప్రదేశ్ పాలిట ఆశాజ్యోతి గా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి, అహర్నిశలు కృషి చేస్తున్నారని వైకాపా కల్లబొల్లి మాటలతో ప్రజల ముంగిట ఆడుతున్న డ్రామాలు ఎవరు హర్షించడం లేదని ఎమ్మెల్యే రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బగ్గు అర్చన, శిమ్మ చంద్రశేఖర్, బైరి భాస్కరరావు, గొద్దు చిట్టిబాబు, సాసుపల్లి కృష్ణబాబు, కింజరాపు రామారావు, అడపా చంద్రశేఖర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సిబిఎం గర్ల్స్ హై స్కూల్ అక్రమ

# రిజిస్ట్రేషన్ తక్షణమే రద్దు చేయాలి

### - వామపక్షాలు నాయకులు

బొబ్బిలి, జనవరి 30: మేజర్ న్యూస్:
బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి వందేళ్ళ చరిత్ర కలిగిన సిబిఎం గర్ల్స్ స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ ను తక్షణమే రద్దుచేయాలని వామపక్షాలు డిమాండ్ చేశారు. అలాగే స్కూల్ గుర్తింపు రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ సిబిఎం స్కూల్ గేట్ ముందు సిపిఐ పార్టీ, రైతు సంక్షేమ సంఘం, అఖిల భారత విద్యార్థి యువజన సంఘాలు ఆధ్వర్యంలో సిబిఎం స్కూల్ గేటు ముందు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు మాట్లాడుతూ స్కూల్ కరస్పాండెంట్ అయినటువంటి రత్నకుమార్ తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి బొబ్బిలి పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు తూముల భాస్కర రావు కి కారు చౌక అమ్మడం దుర్మార్గమని ఆరోపించారు .ఇది ముమ్మాటికి వ్యాధి విద్యార్థులకు తీరని అన్యాయమని. దీనిపై స్థానిక శాసనసభ్యులు బేబీ నాయన గారు. మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు జరిపి స్కూలును అమ్మిన వారి పైన కొన్న వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సిబిఎం స్కూల్



అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేసి పేద పిల్లలకు న్యాయం చేయాలని గత నాలుగు నెలలుగా పలు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నించారు. పేద విద్యార్థులకు అన్యాయం జరిగితే భవిష్యత్తులో ఉద్యమాలను ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. సిపిఐ నాయకులు పాలూరి కృష్ణ ఏఐఎస్ఎఫ్ బొబ్బిలి డివిజన్ కార్యదర్శి వి శ్రావణ్ కుమార్. ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు బి గణేష్ సిపిఐ సభ్యులు కే సంజీవ్. కె రవి పాల్గొన్నారు.

# నేటి నుంచి అరకు చలి ఉత్సవ్




అరకులోయ, జనవరి 30, మేజర్ న్యూస్:
ఆదివాసుల జీవన విధానాన్ని బాహ్య ప్రపంచానికి చాటిచెప్పేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అరకు చలి ఉత్సవ్ ఈనెల 31వ తేదీ శుక్రవారం ప్రారంభమవుతోంది.వరుసగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న చలి పండుగకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్,అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్,పాడేరు సబ్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్ నేతృత్వంలో జిల్లా, డివిజన్,మండల స్థాయి అధికారులు ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు.మునుపెన్నడూ లేని విధంగా పర్యాటకులు,ఈ ప్రాంతం వాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందులా ఏర్పాట్లు జరిగాయి.అరకు చలి ఉత్సవాల్లో గిరిజన సాంప్రదాయ నృత్యాలు,హాట్ ఎయిర్ బెలూన్లు, కాఫీ రుచి, పుష్ప ప్రదర్శనలు,మారథాన్,సైక్లింగ్ కార్నివాల్,ఫుడ్ కోర్టు, వివిధ రకాల స్టాల్స్, గిరిజన వంటకాలను ఏర్పాటు చేశారు.దీంతోపాటు అరకులోయ పరిసర ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ప్రధాన రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు.అరకు చలి ఉత్సవ్ సందర్భంగా గన్నెల, కొత్తభళ్ళుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలల్లో ముగ్గుల పోటీలు (రంగవల్లిలు) నిర్వహిస్తున్నట్టు ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయురాలు తెలగంజి.పద్మావతి, వంతల.జానకమ్మ విలేకరులకు తెలిపారు.పాడేరు ఐటిడిఏ సౌజన్యంతో పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజన సంస్కృతి మ్యూజియం ఆవరణలో పోటీలు జరుగుతాయని వారు చెప్పారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపే వారంతా తమను సంప్రదించి పేర్లు నమోదు చేయించుకోవాలని పద్మావతి,జానకమ్మ చెప్పారు. అరకులోయ పరిసర ప్రకృతి అందాలను వీక్షించేందుకు హెలికాప్టర్ ఏర్పాటు చేశారు. హెలికాప్టర్లో విహరించేందుకు ఉత్సాహం చూపే వారు టికెట్ల రూపంలో విహరించ వచ్చని అధికారులు ప్రకటించారు.హెలికాప్టర్లో విహరించే ఈ కార్యక్రమాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ప్రారంభించి విహరించారు.అరకు చలి ఉత్సవ్ సందర్భంగా మొట్టమొదటిసారిగా హెలికాప్టర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంతం వాసులు హెలికాప్టర్లో సుందర దృశ్యాలను వీక్షించేందుకు ఎగబడుతున్నారు. మరికొందరు హెలికాప్టర్ ను చూసేందుకు గ్రామాల నుంచి తరలివస్తున్నారు. అరకులోయలో ఎప్పుడు పడితే అప్పుడు ఆకాశంలో చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్ ను చూసి ఆనందంతో చిన్నారులు గంతులు వేస్తున్నారు.చలి పండుగలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు వీలుగా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

### రథసప్తమి వేడుకలకు మంత్రి నారా లోకేష్‌ను

# ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం , జనవరి 30, మేజర్ న్యూస్:
దేశంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు గడించిన కలియుగ ప్రత్యేక్షదైవంగా శ్రీ సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలకు మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేయడంతో శ్రీకాకుళం నగరం ముస్తాబవుతుంది. కేంద్ర రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అన్ని విధాలుగా చొరవ చూపుతున్నారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ స్వప్నిక్ దినకర్ పుండకర్, ఎస్పీ కెవీ మహేశ్వరరెడ్డి సూచనలతో ఓ వైపు బందోబస్తుకు తగిన ఏర్పాట్లు మరో వైపు భక్తులు గతంలో వేగంగా స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాటు చేస్తున్నారు. ఆలయానికి ఎదురుగా ఉన్న దుకాణ సముదాలతో పాటు అక్రమణలను తొలగించడంతో విశాలంగా మారిపోయింది. ఇంద్ర పుష్కరనికి ఆనుకుని విశాలమైన రోడ్లు వేశారు. రాష్ట్ర



ప్రభుత్వం రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగ ప్రకటించడమే తరువాయి గత నెల రోజుల నుండి శ్రీకాకుళం నగరం అంగరంగ వైభవంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వామి వారికిరథ సప్తమి రోజున ప్రభుత్వమే పట్టువస్త్రాలను సమర్పించనుంది. ఇప్పటికే సుడా, నరగపాలకసంస్థ, దేవాదాయశాఖ, పబ్లిక్ హేల్త్ నిధులతో అవసరమైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. వెలుగులరేడు పండుగను వెలుగులతో సాగాలని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీంతో ఎమ్మెల్యే గొండు శంకర్ రథసప్తమి వేడుకలకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ఆహ్వానించారు. గురువారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం నగరం సుందరీకరణ , అభివృద్ధి చేస్తున్న పనులుపై ఫోటోలు, వీడియోలను చూపిస్తు తొలిపండుగకు రావాలంటు ఎమ్మెల్యే శంకర్ ఆహ్వానించారు. నిధులు పెద్ద ఎత్తున కేటాయిస్తున్నామన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా తొలిసారిగా నగరంలోని 4. 5 కిలో మీటర్లు మేరకు స్వామివారికి శోభయాత్రను సైతం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. దీంట్లో భారీ స్థాయిలో భక్తులు , కళాకారులను భాగస్వామ్యం చేస్తున్నామని లోకేష్ దృష్టి తెలిపారు .నగరానికి ఉన్న రహదారులవైపులన్నీ సుందరీకరణ చేస్తుండడంతో భారీ గా ఖర్చు అవుతున్నందున ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం చేయాలని కూడ మంత్రి లోకేష్ ను ఎమ్మెల్యే శంకర్ కోరారు. దీనిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తు రథసప్త వేడుకల్లో సామాన్య భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలనిసూచించారు. అరసవిల్లి చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఈ ఉత్సవాలు జరపాలని ఆయన శంకరును కోరారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సాయం అందిస్తామని భరోసా ఇచ్చారన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె గెలుపుకు కృషి చేద్దాం

### ఏపిటిఎఫ్ నాయకులు

బొబ్బిలి, మేజర్ న్యూస్, జనవరి 30:
రానున్న మార్చి నెలలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయనున్న మాజీ ఎమ్మెల్సీ శ్రీ గాదే శ్రీనివాసులు నాయుడు గెలుపుకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ మడక బలరాం నాయుడు గారు



పిలుపునిచ్చారు. బొబ్బిలిలో జరిగిన బొబ్బిలి ప్రాంతీయ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ విద్యారంగ మరియు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పట్ల విశేషమైన అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్సీ శ్రీ గాదే శ్రీనివాసులు నాయుడు కి ఏపిటిఎఫ్ (1938) రాష్ట్ర సంఘం తమ మద్దతును ఇస్తున్నదని, కావున ఏపీటీఎఫ్ కార్యకర్తలందరూ విశేషంగా శ్రమించి శ్రీ గాదె గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి వెంకట నాయుడు మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయ పరమైన సమస్యల సాధనకు మరియు ఏపీటీఎఫ్ సంఘ పటిష్టతకు ఈ ఎన్నిక ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా శాఖ ఉపాధ్యక్షులు గంట సత్యనారాయణ, సిహెచ్ రామారావు, బొబ్బిలి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీర సన్యాసినాయుడు, బి సుధాకర్ రావు, తెర్లాం మండల ప్రధాన కార్యదర్శి కె గోపాలకృష్ణ నాయుడు, బాడంగి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై. శ్రీనివాసరావు, నాని వాణి ప్రసాద్ మరియు బొబ్బిలి ప్రాంతీయ మండలాల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ విజయవంతం చేయండి

### డీలర్లు సమావేశంలో సి.ఎస్.డి.టి. స్వర్ణలత

తెర్లాం జనవరి 30(మేజర్ న్యూస్) :
నిత్యా వసర సరుకుల పంపిణీ విజయ వంతం చేయాలని సివిల్ సప్లై స్ డి టి స్వర్ణలత సూచించారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డీలర్లు తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యావసర సరుకుల తీసుకు వెళ్ళేటప్పుడు ఖచ్చితంగా తూకం వేసి తీసుకు వెళ్లాలన్నారు. గుడాంనుంచి షాపుకు తీసుకువెళ్లిన తరువాత ఎచ్చు తగ్గులు వస్తే అది గుడాం వారి బాధ్యత కాదు కాబట్టి అందుకు సరుకులు చాలా




జాగ్రత్తగా తీసుకు వెళ్లాలని డీలర్లకు సూచించారు. అలాగే ఎం.డి.యు. లకు సరుకులు ఇచ్చినప్పుడు కూడా జాగ్రత్తలు పాటించాలన్నారు. అధికారులు తనిఖీలు వచ్చినపుడు స్టాకు రిజిస్టరు విధిగా ఉంచాలన్నారు. అలాగే పరికరాలు పనిచేయక పోతే వాటిని బొబ్బిలి తహసీల్దార్ కార్యాలయం లో సాంకేతిక సహాయకులు ఉంటారని ఆతని సేవలు వినియోగించు కావాలని సూచించారు. సమావేశంలో ఆమె తో పాటు డీలర్ సంఘ అధ్యక్షులు తెంటు సూర్య నారాయణ ఉపాధ్యక్షులు శేఖర్ కోశాధికారి శ్రీనివాస రాజు ఎన్. తిరుపతి రావు డీలర్లు. తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆరా

### - సమగ్ర విచారణకు ఆదేశం

టెక్కలి, జనవరి 30, మేజర్ న్యూస్:
జిల్లా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పసికందును తొడలో సూది ఉండి పోయిన ఘటనపై గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు విచారణకు ఆదేశించారు. విధినిర్వహణలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించకుండా నిర్లక్ష్యంపైఆసుపత్రి పర్యవేక్షకు లను ప్రశ్నించారు.ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మంత్రి వర్యులు ఆదేశించారు.

